

మరిన్ని కథనాల కోసం యూట్యూబ్‌లో ప్రసారమవుతున్న మీ SREECHAKRA NewsTVని వీక్షించవచ్చు. ప్లీజ్, సబ్‌స్క్రైబ్, లైక్,



https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 10 | సంచిక 51 | కర్నూలు | ఆదివారం 16 మార్చి 2025 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi







## స్వచ్ఛాంధ్ర లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

కేంద్రం అందిస్తున్న ఆర్థిక సాయంతో రాష్ట్రాన్ని వేగంగా అభివృద్ధి చేస్తాం

తణుకులో స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ఏపీ సీఎం చంద్రబాబు

ఎన్టీఆర్ పార్కులో మున్సిపల్ కార్మికులతో కలిసి చెత్తను ఊడ్చి పరిశుభ్రం చేసిన ముఖ్యమంత్రి











భీమవరం /తణుకు, మార్చి 15:×( శ్రీ చక్ర ) స్వచ్ఛాంధ్ర లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి. పర్యావరణ పరిరక్షణకు అందరూ కృషి చేయాలి. ఇళ్లతో పాటు మన చుట్టూ ఉన్న పరిసరాలు, స్కూళ్లు, కాలేజీలు, ప్రభుత్వ కార్యాలయాలు, బహిరంగ ప్రదేశాలు, ప్రార్థనా మందిరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. గత పాలకులు రాష్ట్రాన్ని విధ్వంసం చేశారు. రూ. 10 లక్షల కోట్ల అప్పుభారం ప్రజలపై మోపారు. రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్నామని, ప్రజల సహకారంతో ఏపీని అభివృద్ధి పథంలో నడిపిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా తణుకులో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. ఇది ప్రజా ప్రభుత్వం :1978, మార్చి 15వ తేదీ ... 45 ఏళ్ల క్రితం ఇదే రోజు నేను మొదటి సారి అసెంబ్లీలో అడుగుపెట్టాను. ఈ రాష్ట్రంలో ఎవరికీ దక్కని అసాధారణ గౌరవం నాకు దక్కింది. తెలుగు ప్రజలకు సేవ చేయాలన్నదే నా లక్ష్యం. పాలనలో సంస్కరణలు తెస్తున్నాం. టీడీపీ, బీజేపీ, జనసేన కలయికను ప్రజలు ఆశీర్వదించారు. కేంద్ర సహకారంతో రాష్ట్రం అభివృద్ధి బాట పట్టింది. స్వర్ణాంధ్ర 2047 పేరుతో ఒక స్పష్టమైన విధానం తీసుకొచ్చాం. గత పాలకులు ఏనాడైనా ప్రజల్లో తిరిగారా ? పరదాలు కట్టుకుని తిరిగారు. గాల్లో వస్తుంటే నేలపై చెట్లు నరికించారు. ప్రజలు స్వేచ్ఛగా మాట్లాడే పరిస్థితులు లేకుండా చేశారు. ఐదేళ్లు రాష్ట్రాన్ని లూటీ చేసి రూ. 10 కోట్ల అప్పులు ప్రజలపై మోపారు. అసలు , వడ్డీ కడుతున్నాం. గత పాలకులు చెత్తపైనా పన్ను వేశారు. మీ పట్టాదారు పుస్తకాలపై వారి బొమ్మలు వేశారు. రాజముద్రతో పట్టాదారు పుస్తకాలు ఇచ్చే బాధ్యత తీసుకుంటాం. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తెచ్చి లక్షల భూములు కబ్జా చేసేందుకు సిద్ధమయ్యారు. రికార్డులు తారుమారు చేశారు. ప్రైవేటు భూములు 22 ఏ కింద పెట్టేశారు. తప్పులు చేసి కప్పిపుచ్చుకునేందుకు రాజకీయ ముసుగులో ఎదురుదాడి చేస్తున్నారు. స్థిరమైన ప్రభుత్వంతోనే సుస్థిరమైన అభివృద్ధి సాధ్యమవుతుంది. మన దేశంలో ఒక్క పెన్షన్ల కిందే ప్రతి నెలా 64 లక్షల మందికి ఏడాదికి రూ. 33 వేల కోట్లు వెచ్చిస్తోంది ఏపీ ప్రభుత్వమే. గత ప్రభుత్వంలో ముక్కుతూ మూలుగుతూ పింఛన్లు ఇచ్చారు. రూ. 200 పింఛన్ని రూ. 2 వేలు చేసింది నేనే. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు రూ. 3,000 పింఛను రూ.4000 వేలు చేశాను. డయాలసిస్ రోగులకు రూ. 10 వేలు ఇస్తున్నాం. మంచానికే పరిమితమైన వారికి రూ. 15 వేలు పింఛను ఇస్తూ మానవత్వాన్ని నిరూపించుకున్నాం. ఎన్నికల్లో చెప్పిన విధంగా సూపర్ సిక్స్ హామీలు అమలు చేస్తున్నాం. మే నెల నుంచి ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అందరికి తల్లికి వందనం అందిస్తున్నాం. ప్రజలు పనుల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా వాట్సాప్ గవర్నెన్స్ తెచ్చాం. దేశంలో ఎక్కడా లేని విధంగా మధ్యతరగతి కుటుంబాలకు బీమా కల్పిస్తున్నాం. రైతు భరోసా కింద రూ. 20 వేలు ఇచ్చే బాధ్యత తీసుకుంటాం. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బు జమ చేస్తున్నాం. గత

## నన్ను కూడా కొట్టారు..ఏడు రోజులు జైలు తిండి తిన్నా




గోలాఘాట్: కాంగ్రెస్ హయాంలో ఒకప్పుడు అసోంలో తనకు ఎదురైన అనుభవాన్ని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా గుర్తుచేసుకున్నారు. అసోం లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు తనను కొట్టడం, జైలులో పెట్టడం జరిగిందని, ఏడు రోజుల పాటు జైలు తిండి తిన్నానని అమిత్‌షా చెప్పారు. అసోంలోని డెర్గావ్‌లో "లచిచ్ బర్ఫుకాన్ పోలీస్ అకాడమీ"ని శనివారంనాడు ఆయన ప్రారంభించారు. ఈశాన్య రాష్ట్రాలైన అసోం, మిజోరంలో మూడు రోజుల పర్యటనలో భాగంగా ఆయన ఇక్కడకు వచ్చారు."అసోంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు నన్ను కూడా కొట్టారు. అప్పుడు ముఖ్యమంత్రిగా హితేశ్వర్ సైకియా ఉన్నారు. మేము ఇందిరాగాంధీకి వ్యతిరేకంగా "అస్సాం కీ గాలియాన్ సునీ హై, ఇందిరా గాంధీ ఖూనీ హై" అనే నినాదులు ఇచ్చేవాళ్లం. నేను కూడా అసోంలో జైలు తిండి తిన్నాను. అసోంని కాపాడేందుకు యావద్దేశం నుంచి ప్రజలు వచ్చారు. ఈరోజు అసోం అభివృద్ధి పథంలో ముందుకు దూసుకెళ్తోంది" అని అమిత్‌షా తెలిపారు. అసోం సీఎంగా హితేశ్వర్ సైకియా 1983-85, 1991-1996 వరకూ ఉన్నారు.మెఘులులకు వ్యతిరేకంగా విజయం సాధించడంలో అసోంకు సహకరించిన పోరాట యోధుడు లచిత్ బర్ఫూకాన్ అని, ఆయన పేరును పోలీసు అకాడమీకి పెట్టిన సీఎం హిమంత్ శర్మ అభినందనీయుడని అమిత్‌షా అన్నారు. లచిత్ బర్ఫూకాన్ అసోంకే పరిమితమైనప్పటికీ ఆయన బయోగ్రఫీ 23 భాషల్లో వెలువడి విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తోందన్నారు.

## భాషా వివాదంపై స్పందించిన పవన్ కల్యాణ్..



అమరావతి, మార్చి 15: భాషా వివాదంపై ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పందించారు. ఎక్స్ వేదికగా స్పందించిన పవన్.. ఒక భాషను బలవంతంగా విధించడం లేదా ఒక భాషను వ్యతిరేకించడం సరికాదన్నారు. ఈ రెండూ భారత జాతీయ, సాంస్కృతిక ఏకీకరణ లక్ష్యాన్ని సాధించడంలో సహాయపడవన్నారు. హిందీని ఒక భాషగా తానెప్పుడూ వ్యతిరేకించలేదని క్లారిటీ ఇచ్చారు పవన్. నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ 220 హిందీని అమలు చేయనప్పుడు.. దాని విధింపు గురించి తప్పుడు కథనాలను వ్యాప్తి చేయడం ఎందుకు అని పవన్ కల్యాణ్ ప్రశ్నించారు. ఇలా చేయడం ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం తప్ప మరొకటి కాదన్నారు.నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ ప్రకారం.. విద్యార్థులు విదేశీ భాషతో పాటు ఏదైనా రెండు భారతీయ భాషలను(తమ మాతృభాషతో సహా) నేర్చుకునే సౌలభ్యాన్ని కలిగి ఉంటారన్నారు. హిందీ వద్దనుకుంటే.. తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, మరాఠీ, సంస్కృతం, గుజరాతీ, అస్సామీ, కాశ్మీరీ, ఒడి యా, బెంగాలీ, పంజాబీ, సింధీ, బోడో, డోగ్రీ, కొంకణి, మైథిలీ, మైతేయి, నేపాలీ, సంతాలి, ఉర్దూ లేదా మరే ఇతర భారతీయ భాషనైనా ఎంచుకోవచ్చన్నారు. బహుళ-భాషా విధానం ఎంపికతో విద్యార్థులను ప్రోత్సహించడానికి, జాతీయ ఐక్యతను ప్రోత్సహించడానికి, భారతదేశం గొప్ప భాషా వైవిధ్యాన్ని కాపాడడానికి ఉపకరిస్తుందన్నారు. రాజకీయ ఎజెండాల కోసం నూతన విద్యా విధానాన్ని తప్పుగా అర్థం చేసుకోవడం, పవన్ తన వైఖరిని మార్చుకున్నారని చెప్పడం సదరు వ్యక్తుల అవగాహనా రాహిత్యాన్ని ప్రతి బింబిస్తుందని విమర్శించారు. జనసేన పార్టీ ప్రతి భారతీయునికి భాషా పరమైన స్వేచ్ఛ, విద్యా ఎంపిక సూత్రా నికి కట్టుబడి ఉందని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.




అమరావతి, మార్చి 15: వెంకటపాలెంలో శ్రీవారి కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరుగుతోంది. టీటీడీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీనివాస కళ్యాణోత్సవానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దంపతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు సీఎం దంపతులు. అమరావతి పునర్నిర్మాణం విజయవంతంగా జరగాలంటూ శ్రీనివాస కళ్యాణం నిర్వహిస్తున్నారు. కళ్యాణ వేదిక వద్దకు ముఖ్యమంత్రి చంద్రబాబు సతీసమేతంగా విచ్చేశారు. వేద పండితుల నుంచి ఆశీస్సులు తీసుకున్నారు.రాజధానిలో ప్రతీ ఇంటికి కళ్యాణ ఆహ్వాన పత్రిక అందజేశారు. రాజధాని గ్రామాల ప్రజలు స్వామివారి కళ్యాణోత్సవానికి భారీగా తరలి వచ్చారు. శ్రీనివాస కళ్యాణానికి వచ్చే భక్తులకు సకల సౌకర్యాలు ఏర్పాటు చేశారు. శ్రీనివాస కళ్యాణం భక్తులందరూ వీక్షించేలా అతిపెద్ద ఎల్ఈడీ స్క్రీన్‌లు ఏర్పాటు చేశారు. 600 మంది పోలీసులతో భద్రతా ఏర్పాట్లు చేశారు. 5 డ్రోన్, 70 సీసీ కెమెరాలతో నిరంతరం గస్తీ నిర్వహిస్తున్నారు. 2 వేల మంది శ్రీవారి సేవకులతో భక్తులకు సేవలు అందిస్తున్నారు. భక్తులకు శ్రీవారి లడ్డూ ప్రసాదంతో కూడిన కిట్‌ను టీటీడీ అధికారులు అందిస్తున్నారు.

## ఓటర్-ఆధార్ కార్డు సీడింగ్‌పై సీఈసీ చర్చలు

న్యూఢిల్లీ, మార్చి15 :ఓటరు ఐడీల్లో జరిగిన అవకతవకల ఆ సమస్యను పరిష్కరించేందుకు భారత ప్రధాన ఎన్నికల అధికారి జ్ఞానేశ్ కుమార్ కీలక నిర్ణయం తీసుకున్నారు. కేంద్ర హోంశాఖ కార్యదర్శి, లెజిస్లేటివ్ సెక్రటరీతో పాటు యూఐడీఏఐ సీఈవోతో భేటీకానున్నారు. ఓటరు ఐడెంటిటీ కార్డును.. ఆధార్ కార్డుతో అనుసంధానం చేయాలన్న అంశంపై చీఫ్ ఎలక్షన్ కమీషనర్ నిర్ణయం తీసుకోనున్నారు. ఎలక్టోరల్ డేటాలో జరుగుతున్న అక్రమాలకు చెక్ పెట్టే ఆలోచనతో ఓటరు-ఆధార్ కార్డు సీడింగ్ గురించి చర్చించనున్నారు. అయితే వాలంటరీ పద్ధతిలో ఆధార్ డేటాబేస్‌తో ఓటరు ఐడీలను సీడింగ్ చేసే అవకాశం ఇప్పటికే ఉన్నది. కానీ అక్రమాలు ఎక్కువ అవుతున్న నేపథ్యంలో.. ఈ ప్రక్రియను కచ్చితంగా పాటించే రీతిలో చర్యలు చేపడుతున్నారు.

## శాసనమండలి లో ఎమ్మెల్సీ కవిత



## తెలంగాణ గీతాన్ని ఆంధ్రా మ్యూజిక్ డైరెక్టర్ తో రూపొందించారు

హైదరాబాద్,మార్చి 15, జయహే జయహే తెలంగాణ గీతం పై ఆంధ్ర మ్యూజిక్ డైరెక్టర్ తో పాట రూపొందించడం ఎవరికి అర్థం కాని విషయం. మన దగ్గర మ్యూజిక్ డైరెక్టర్ లేనట్టు ఆంధ్రవారితో రూపొందించడం సోషల్ మీడియాలో అభ్యంతరం వ్యక్తం అవుతోందని ఎమ్మెల్సీ కవిత అలన్నారు. . తెలంగాణ తల్లిని ఉద్యమ సమయంలో వేలాదిగా పెట్టుకున్నము ఆ తెలంగాణ తల్లికి గెజిట్ లేదు , జీవో లేదని తెలంగాణ తల్లిని మాములు తల్లిని చేశారు. బతుకమ్మ , బోనం ఉంటేనే ఒక ప్రత్యేకత. ఎలాంటి ప్రత్యేకతలు లేకుండా చేశారు మెజార్టీ ప్రజలు ఒప్పుకోవడం లేదు. నా తెలంగాణ కోటి రతనాల వీణ అని జైలు గోడలు మీద రాసిన గొప్ప కవి స్వతంత్ర సమరయోధులు. దాశరతి శతజయంతి ప్రభుత్వం నిర్వహించాలి. 2కోట్ల 64 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండింది అన్నారు ఇది ఖచ్చితంగా కాళేశ్వరం ప్రాజెక్టు, బీఆర్ఎస్ పాలన వల్లనే జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని విస్మరిస్తున్నది. కాళేశ్వరం ద్వారా ప్రతి చెరువును నింపినం. 20 వేల కోట్ల రుణమాఫీ చేసాం అన్నారు ఎన్నికల ముందు ప్రతి రైతుకు 2లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పారు. ఇప్పటికి అప్పు తీరక సంపూర్ణ రుణమాఫీ జరగక రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. 500 బోనస్ ఇచ్చామని అన్నారు ఎక్కడికి పోయిన ప్రతి రైతు బోనస్ మీద మాట్లాడాలని నా దృష్టికి తెస్తున్నారు. నాగార్జున సాగర్ ఎందుకు స్వాధీనం చేసుకోలేదో ప్రభుత్వం సమాధానం చెప్పాలి. పెట్టుబడులపై శ్వేత పత్రం రిలీజ్ చేయాలి. ఎల్ఆర్ఎస్ కట్టవద్దని చెప్పి ఇప్పుడు ఎల్ఆర్ఎస్ కట్టమని చెబుతున్నారు మరోవైపు హైడ్రా తో విధ్వంసం చేస్తున్నారు.. బడ్జెట్ సమావేశాలు సమయం పెంచాలి. సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ ఉద్యమంలో పాల్గొనలేదు కావున తెలంగాణ ప్రజల మనోభావాలను అనుగుణంగా నడ్చుకోవడం లేదు.

# సంపాదకీయం

## ఆర్థిక మాంద్యం దిశగా ప్రపంచం...

### 2022 తర్వాత అతిపెద్ద ఇంట్రాడే నష్టాలు రికార్డు

అమెరికాలో అసలేం జరుగుతోంది..? డొనాల్డ్ ట్రంప్ ప్రెసిడెంట్‌గా రెండోసారి పదవి చేపట్టిన తర్వాత ప్రపంచంలో పరిస్థితులన్నీ అల్లకల్లోలంగా మారాయి. ఇప్పుడు ఏకంగా అమెరికా ఆర్థిక వ్యవస్థే అతలాకుతలం అయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ట్రంప్ దెబ్బకు ఇది వరకు ఎన్నడూ లేని విధంగా తాజాగా అమెరికన్ స్టాక్ మార్కెట్ భారీ పతనాన్ని చవిచూసింది. ప్రస్తుత పరిణామాలు చూస్తుంటే, అమెరికాలో మళ్లీ మాంద్యం రాబోతోందా అనే డౌట్లు వస్తున్నాయి. అమెరికా స్టాక్ మార్కెట్ క్రాష్ అయ్యింది. ఇటీవల ఎప్పుడూ లేనంతగా భారీ పతనాన్ని చవి చూసింది. అధిక అమ్మకాల ఒత్తిడితో అమెరికన్ మార్కెట్ టెన్షన్ పెంచింది. నాస్‌డాక్, ఎస్ అండ్ పీ దారుణంగా పడిపోగా? ఏకంగా నాలుగు ట్రిలియన్ డాలర్లు? అంటే, రూ.349 లక్షల కోట్ల మేరకు తుడిచిపెట్టుకుపోయింది. ఫ్రాన్స్, యూకే వంటి కొన్ని దేశాల జీడిపి కంటే ఇది ఎక్కువ మొత్తం. ఈ పరిణామంతో అగ్రరాజ్యంలో ఆర్థికమాంద్యం నెలకొందనే వాదనలు మళ్లీ ఊపందుకున్నాయి. అయితే, దీనింతటికీ కారణం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనుసరిస్తోన్న వాణిజ్య విధానాలే అని అభిప్రాయం ఉంది. మెక్సికో, కెనడా, చైనాలపై భారీగా సుంకాలు విధించడం వంటి చర్యలు స్టాక్ మార్కెట్ కుప్పకూలిపోవడానికి దారి తీశాయని అంటున్నారు. భారత్ సహా వివిధ దేశాలపై ట్రంప్ టారిఫ్ యుద్ధం తర్వాత ప్రపంచంలోని అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలో ట్రేడ్ వార్ మొదలవ్వగా? ఆర్థిక మాంద్యం ఏర్పడిందనే ఆందోళనలు ఇన్వెస్టర్లను భయాందోళనలకు గురి చేస్తున్నాయి. ఫలితంగా భారీగా అమ్మకాలు కొనసాగాయి. ప్రధానంగా టెక్నాలజీ సెగ్మెంట్‌కు చెందిన షేర్లను ఇన్వెస్టర్లు అమ్ముకున్నారు. 2022 తర్వాత ఈ సెగ్మెంట్‌లో అతిపెద్ద ఇంట్రాడే నష్టాలు రికార్డు ఇదే. ఈక్విటీలు మాత్రమే కాకుండా? కార్పొరేట్ బాండ్స్, క్రిప్టోకరెన్సీ సహా ఇతర రంగాల్లో కూడా భారీ అమ్మకాల రోజంతా కొనసాగాయి.ఇక, భారత్ సహా కెనడా, మెక్సికో, చైనా వంటి అనేక దేశాలపై డొనాల్డ్ ట్రంప్ కొత్తగా టారిఫ్‌ను ప్రకటించడం మార్కెట్‌లో అనిశ్చితికి దారి తీసినట్టయింది. ఎస్ అండ్ పీ 2.7, నాస్‌డాక్ నాలుగు శాతం మేర క్షీణించింది. గత ఏడాది డిసెంబర్‌లో గరిష్ట స్థాయిలో అమెరికా షేర్ మార్కెట్ పతనం కాగా.. ఈ నాలుగు నెలల్లో దాన్ని మించిన స్థాయిలో పడిపోవడం చర్చనీయాంశమైంది. డౌ జోన్స్ ఇండస్ట్రియల్ యావరేజ్ 890 పాయింట్లు పతనమైంది 41,911.71 వద్ద దాని ట్రేడింగ్ ముగిసింది. ఎస్ అండ్ పీ 155.64 పాయింట్లను నష్టపోయి.. 5,614.56 వద్ద ముగిసింది. ఈ ఏడాదిలో ఇదే అతిపెద్ద పతనం. ఈ క్రమంలో? నాస్‌డాక్ 727.90 పాయింట్ల మేర నష్టపోయింది. 17,468.32 వద్ద ట్రేడింగ్ ముగిసింది. ఇక, ఎలాన్ మస్క్‌కు చెందిన టెస్లా షేర్లు కూడా 15 శాతానికి పైగా పడిపోయాయి. డిసెంబర్ 17 నుండి ఈ సంస్థ షేర్ వాల్యూ 50 శాతం ఆవిరయ్యింది. 2020 సెప్టెంబర్ తర్వాత అతిపెద్ద ఇంట్రాడే పతనం ఇదే. దీనితో, ఆర్థిక మాంద్యం భయంతో అమెరికా ట్రెజరీ దిగుమతులు భారీగా పడిపోయాయి. టాప్ టెక్ కంపెనీలైన మైక్రోసాఫ్ట్, ఎన్విడియా, టెస్లా, మెటా, ఆల్ఫాబెట్ తీవ్రమైన అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కోగా వాటి షేర్ల ధరలు 4% నుండి 11% మధ్య పడిపోయాయి. మైక్రోసాఫ్ట్, అమెజాన్ షేర్లు కూడా కుదేలయ్యాయి.అమెరికా మార్కెట్ల పతనం ప్రపంచవ్యాప్తంగా ప్రభావం చూపించింది. ట్రంప్ ఇటీవల ఇచ్చిన ఇంటర్వ్యూలో చేసిన వ్యాఖ్యల తర్వాత పెట్టుబడిదారుల విశ్వాసం తగ్గింది. దీనితో అమెరికా ప్రభుత్వ బాండ్లకు డిమాండ్ తగ్గింది. సాధారణంగా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేటు అంచనాలతో పాటు కదిలే 2 సంవత్సరాల నోట్ దిగుబడి 10.4 బేసిస్ పాయింట్లు తగ్గి 3.898 శాతానికి చేరుకుంది. ఇది మార్చి 7న ఆలస్యంగా 4.002 శాతం నుండి, సెప్టెంబర్ తర్వాత అతిపెద్ద రోజువారీ తగ్గుదలకు దారి తీసింది. బెంచ్‌మార్క్ యూఎస్ 10-సంవత్సరాల నోట్ల దిగుబడి 9.3 బేసిస్ పాయింట్లు తగ్గి 4.225 శాతానికి చేరుకోగా? 30-సంవత్సరాల బాండ్ దిగుబడి 6.9 బేసిస్ పాయింట్లు తగ్గి 4.548 శాతానికి చేరుకుంది. ఇక, ట్రంప్ ప్రకటించిన టారిఫ్‌లలో అనిశ్చితి ఒపెక్ + ఉత్పత్తిదారుల నుండి పెరుగుతున్న ఉత్పత్తితో పాటు పెట్టుబడిదారులను టెన్షన్ పెట్టగా? చమురు ధరలు కూడా పడిపోయాయి. అయితే, ఇరానియన్ చమురు ఎగుమతులపై ఆంక్షలు నష్టాలను పరిమితం చేశాయి. అలాగే, గత వారం చివర్లో అమెరికా ద్రవ్యోల్బణ డేటాపై ఆధారపడి? భౌగోళిక రాజకీయ అనిశ్చితి కారణంగా బంగారం ధరలు కూడా పడిపోయాయి. చివరికి, క్రిప్టోకరెన్సీ కూడా నవంబర్ తర్వాత కనిష్ట స్థాయిని తాకింది.అమెరికా ఫెడరల్ రిజర్వ్? మాంద్యాన్ని ఎదుర్కోవడం కోసం చాలా ప్రయత్నాలు చేస్తూ వస్తోంది. నాలుగు దశాబ్దాలలో అత్యంత తీవ్రమైన ద్రవ్యోల్బణాన్ని తగ్గించి, అమెరికా ఆర్థిక వ్యవస్థ మాంద్యంలోకి మునిగిపోకుండా కాపాడారు. అయితే, ఇటీవలి ఆర్థిక నివేదికల ప్రకారం? దేశం ఇంకా మాంద్యం ప్రమాదం నుండి బయటపడలేదని హెచ్చరించాయి. నిజానికి, 2006లో హౌసింగ్ మార్కెట్ పతనం వంటి ఆర్థిక అసమతుల్యతల నుండి? 2020లో ప్రపంచ వ్యాపారాన్ని తీవ్రంగా దెబ్బతీసిన కరోనా మహమ్మారి వంటి ఆర్థిక షాక్ వరకు మాంద్యాలు అనేక విధాలుగా మొదలౌతాయి. అయితే, ఇప్పుడు అమెరికా ఎదుర్కుంటున్న మాంద్యం ఇంతకు మించింది. అనేక వ్యాపారాలు, వినియోగదారులు ఎదుర్కొంటున్న కఠినమైన ఆర్థిక పరిస్థితుల నుండి ఈ మాంద్యం పెరుగుతున్నట్లు కనిపిస్తోంది. గతేడాది ఫెడ్ వడ్డీ రేట్లను 23 సంవత్సరాల్లో అత్యధిక స్థాయికి పెంచడం ద్వారా? ఆస్తిని కొనుగోలు చేయడానికి రుణాలు కోరుకునే వాళ్లకి, లేదంటే, క్రెడిట్ కార్డ్ రుణాన్ని ఉన్న అమెరికన్లను మరింతగా ఇబ్బందులకు గురిచేస్తోంది. ఇక, ఇటీవలి మార్కెట్ పతనం ఆర్థిక వ్యవస్థపై విశ్వాసాన్ని దెబ్బతీసింది. దీనితో కంపెనీలు ఉద్యోగాలను తగ్గించడం, కొత్త నియామకాలను నిలిపివేయడం వంటి సమస్యలు పెరిగే అవకాశం ఉంది.

# స్వచ్ఛాంధ్ర లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

మెదటిపేజీ తరువాయి...

ఐదేళ్లలో ఎక్కడ చూసినా గుంతలే. నూటికి 85 శాతం రోడ్లలో గుంతలు లేకుండా చేసిన ఘనత ఎన్డీఏ ప్రభుత్వానిదే. గతంలో 9 ఏళ్లు ముఖ్యమంత్రిగా నేను చేసిన పనుల వల్ల దేశంలో అత్యధిక తలసరి ఆదాయం తెలంగాణ నుంచి వస్తోంది. గత ఐదేళ్లూ అభివృద్ధి అన్న మాట లేకపోవడంతో దక్షిణ భారతదేశంలో తక్కువ తలసరి ఆదాయం వచ్చే రాష్ట్రంగా ఏపీ నిలిచింది. స్వచ్ఛాంధ్ర కోసం ప్రతి ఒక్కరూ కంకణం కట్టుకోవాలిగత పాలకుడు ఐదేళ్లలో కనీసం మట్టి కూడా తీయలేదు. 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను మనకు వారసత్వంగా ఇచ్చారు. స్వచ్ఛత, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ కోసం ఉద్యమం చేయాలి. తణుకులో కూరగాయల మార్కెట్ చూశాను. మిగిలిన కూరగాయలు అక్కడే ఉంచడంతో కుళ్లి పోయి పరిసరాలు కలుషితం అవుతున్నాయి. వేస్ట్ టూ ఎనర్జీ కింద కంపోస్ట్ తయారు చేసే టెక్నాలజీ వచ్చింది. రోజుకు ఒక టన్ను చెత్త వేస్తే కంపోస్టు తయారవుతుంది. నేను ప్రతి నెలా మూడో శనివారం స్వచ్ఛాంధ్ర కార్యక్రమం పెట్టాను. సమాజం కోసం పనిచేయండి. మన ఆరోగ్యం కాపాడే మున్సిపల్ కార్మికులను నా పక్కన కూర్చోబెట్టుకున్నాను. వారిని ప్రతి ఒక్కరూ గౌరవించాలి. మన్సిపల్ కార్మికులను ఆదుకునే బాధ్యత మేము తీసుకుంటాము. ఇంట్లో చెత్త బయట వేసి పరిసరాలు కలుషితం చేయొద్దు. పొడి చెత్త, తడి చెత్త రెంటినీ వేరు చేస్తే ఎంతో ఉపయోగపడతాయి. గుర్రపు డెక్క నుంచి కూడా బ్యాగులు, ఎరువులు తయారు చేసే పరిస్థితికి వచ్చాం. బ్యాగులు కూడా తయారుచేస్తున్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం నిషేధం కార్యక్రమంపై ప్రజల్లో మరింత చైతన్యం కలిగించేందుకు ముందుకొచ్చిన వారిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. ప్లాస్టిక్ పెను భూతం. ప్రకృతిని నాశనం చేస్తోంది. ప్లాస్టిక్ తినడంతో శ్వాసకోశ వ్యాధులు, క్యాన్సర్లు వస్తున్నాయి. ఒకప్పుడు పంజాబ్ రాష్ట్రం దేశానికి అన్నం పెట్టింది. కానీ వారు పండించే పంటకు రసాయన ఎరువులు కొట్టడంతో అవి తింటున్న ప్రజలు క్యాన్సర్ బారిన పడుతున్నారు. నేడు ప్రతి రోజూ పంజాబ్ నుంచి ఢిల్లీకి క్యాన్సర్ రోగులతో ఒక ట్రైన్ వస్తోందంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. మా అత్తగారు క్యాన్సర్ తో చనిపోయారు. ఆవిడ పేరుతో బసవ తారకం క్యాన్సర్ ఆస్పత్రిని నెలకొల్పి వైద్య సేవలు అందిస్తున్నాము. క్యాన్సర్ నివారణపై ప్రభుత్వానికి సలహాలు ఇచ్చేందుకు ప్రముఖ క్యాన్సర్ వైద్య నిపుణుడు నోరి దత్తాత్రేయుణ్ణి సలహాదారుగా నియమించాం. అక్టోబర్ 2 తర్వాత ఆకస్మిక తనిఖీలు చేస్తామళ్లీ 95 నాటి ముఖ్యమంత్రిని చూస్తారు. అక్టోబర్ 2 తర్వాత రాష్ట్రమంతటా ఆకస్మిక తనిఖీలు చేస్తాను. మీ ఊరికి వచ్చే విషయం కేవలం రెండు, మూడు గంటల ముందే తెలుస్తుంది. ఎమ్మెల్యేలు పరుగెత్తాల్సి వస్తుంది. సమైక్యాంధ్రలో పచ్చదనం, పరిశుభ్రత కార్యక్రమం దేశంలోనే మొదటిసారిగా నేను ప్రారంభించాను. . ప్రధాని మోదీ ఆదేశాల ప్రకారం స్వచ్ఛ భారత్ నివేదిక ఇచ్చాను. నా ఆశయం ఒకటే స్వచ్ఛమైన ఏపీ తయారుచేయాలి. స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర మా లక్ష్యం. విశాఖ ,గుంటూరులో 30 మెగావాట్ల రెండు వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్లు నెల్లూరు, రాజమండ్రిలో రూ.700 కోట్లతో 22











మెగావాట్ల విద్యుత్ తయారుచేసే ప్లాంట్లు పెడుతున్నాం. రాష్ట్రంలో 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త రోడ్లపై ఉంది. అందులో 51 లక్షల చెత్త తొలగింపు పూర్తయింది. అక్టోబర్ 2 నాటికి ఎక్కడా చెత్త లేకుండా చేసేందుకు మంత్రి నారాయణ పనిచేస్తున్నారు. 2027 నాటికి 100 శాతం మురుగునీటిని శుద్ధి చేసి వ్యవసాయానికి వాడుతాం. ఒకప్పుడు మరుగుదొడ్లు ఉండేవి కాదు. మహిళల ఆత్మ గౌరవం పేరుతో కొత్తవి నిర్మించాం. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 4 లక్షల 60 వేల మరుగుదొడ్లు మంజూరు చేశాం. అందులో 72 వేల మరుగుదొడ్ల నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. పట్టణాలు, మండల హెడ్ క్వార్టర్స్ లో కమ్యూనిటీ టాయిలెట్స్ నిర్మిస్తాం. ఇండికేటర్స్ ఆధారంగా జిల్లాలకు ర్యాంకులు స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి విభాగానికి పెర్మామెన్స్ ఇండికేటర్ ర్యాంకింగ్స్ తయారుచేశాం. మున్సిపల్ శాఖకు 20 పాయింట్లు , పంచాయతీ రాజ్ కు 28 పాయింట్లు, ఎడ్యుకేషన్ కు 14 పాయింట్లు, టూరిజంకు 11 పాయింట్లు, ఇండస్ట్రీస్కు 13 పాయింట్లు, హాస్టల్స్ కు 11 పాయింట్లు , ఎండోమెంట్ కు 11 పాయింట్లు , ఆస్పత్రులకు 9 పాయింట్లు, ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ కు 5 పాయింట్లు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లకు 7 పాయింట్లు, మార్కెట్స్ కు 9 పాయింట్లు, హైవేస్ కు 3 పాయింట్లు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు 7 పాయింట్లు చొప్పున ఇచ్చాం. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ లో జిల్లాల ప్రోగ్రెస్ గమనిస్తే.... ఎన్టీఆర్ జిల్లా 134 పాయింట్లు, అనాకపల్లి జిల్లా 131 పాయింట్లు , తిరుపతి 128 పాయింట్లు, విశాఖ 127 పాయింట్లు, అనంతపురం 123 పాయింట్లు, కాకినాడ 121 పాయింట్లు, గుంటూరు 119 పాయింట్లు, ఈస్ట్ గోదావరి 118 పాయింట్లు, పల్నాడు 117 పాయింట్లు, అన్నమయ్య 115 పాయింట్లు, అంబేద్కర్ కోనసీమ 115 పాయింట్లు, శ్రీకాకుళం 113 పాయింట్లు, వైఎస్సార్ 113 పాయింట్లు, బాపట్ల111 పాయింట్లు, ఏలూరు 108 పాయింట్లు, కర్నూలు104పాయింట్లు,నంద్యాల 102 పాయింట్లు, సత్యసాయి 102 పాయింట్లు, పార్వతీపురం 100 పాయింట్లు, పొట్టి శ్రీరాములు 100 పాయింట్లు, విజయనగరం 100 పాయింట్లు, కృష్ణా 99 పాయింట్లు, ప్రకాశం 99 పాయింట్లు, వెస్ట్ గోదావరి 97 పాయింట్లు ,చిత్తూరు 91 పాయింట్లు, అల్లూరు సీతారామరాజు68పాయింట్లువచ్చాయి. ఐవీఆర్ఎస్ద్వారాఅందరి పనితనాన్నిఎప్పటికప్పుడు తెలుసుకుం టాను. జపాన్ వంటి దేశాల్లో రోడ్డుపై చెత్త వేయరు. మనకూ అలాంటి అలవాట్లు రావాలి. మున్సిపల్ శాఖలో వివిధ పనుల నిమిత్తం...పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ద్వారా రూ. 150 కోట్లు గ్రాంట్ గా అందబోతున్నాయి. తణుకులో పలు అభివృద్ధి కార్యక్రమాలుతణుకు ఎమ్మెల్యే రాధాకృష్ణ డైనమిక్ లీడర్. తణుకులో పలు అభివృద్ధి పనులకు నిధులు కావాలని అడిగారు. తప్పకుండా మంజూరు చేస్తాం. ఇక తణుకు అనగానే ప్రముళఖ పారిశ్రామికవేత్త ముళ్లపూడి హరిశ్చంద్రప్రసాద్ గారిని మనం గుర్తుచేసుకోవాలి. ఆయన తణుకు మున్సిపాలిటీకి ఎన్నో సేవలు చేశారు. ఈ నియోజకవర్గ ప్రజలు టీడీపీకి ఎక్కువ సార్లు పట్టం కట్టారు. అయితే....తణుకు అనగానే టీడీఆర్ బ్రాండ్లు గుర్తొస్తాయని సీఎం చంద్రబాబుఅన్నారు. అంతకుముందుతణుకు కూర గాయల హోల్ సేల్ మార్కెట్ ను సీఎం చంద్రబాబు పరిశీలించారు. వ్యాపారం జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. పారిశుధ్య కార్మికులతో కలిసి ఎన్టీఆర్ పార్కులో చెత్తను ఊడ్చారు.. స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రజల చేత ప్రతిజ్ఞ చేయించారు

# మంత్రాలయం ను ప్లాస్టిక్ రహిత పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్దుదాం. -సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య



మంత్రాలయం, మార్చి 15(శ్రీచక్ర) :మంత్రాలయం ను ప్లాస్టిక్ రహిత పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్దుదామని వైస్సార్సీపీ మండల ఉపాధ్యక్షులు, గ్రామ సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య ప్రజలను కోరారు. శనివారం శ్రీ మఠం పీఠాధిపతులు శ్రీ సుభుదేంద్రతీర్థులు ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి రాంపురం రెడ్డి సోదరుల ఆదేశాల మేరకు గ్రామంలో నిర్వహించిన స్వచ్ఛ మంత్రాలయం నిర్మాణంలో భాగస్వామ్యులు కావాలని ఎంటిఆర్ షాపింగ్ కాంప్లెక్స్ వరుస లో ఉన్న షాపింగ్ కాంప్లెక్స్ నిర్వాహకులతో కలసి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం ఉందని గ్రామంలోని ప్రతి ఒక్కరూ పొడి చెత్తను తడి చెత్తను వేరు వేరుగా చేసి గ్రామ పంచాయతీ పారిశుధ్య సిబ్బందికి వేసి సహకరించాలని కోరారు. చెత్తను తమ డస్ట్ బిన్ లో వేసి తీసి పెట్టుకోవాలని పరిశుభ్రతకు ఎప్పటికప్పుడు సహకరించి స్వచ్ఛత కలిగిన మంత్రాలయం పుణ్యక్షేత్రంగా తీర్చి దిద్దే అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి నాగరాజు, సచివాలయ ఉద్యోగులు వెల్ఫేర్ అసిస్టెంట్ అనిత ఇంజనీరింగ్ అసిస్టెంట్ శివ ఎన్ ఆర్ ఇజియస్ టిఏ కృష్ణ పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నా

# జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం లో..-సత్య దేవుని సన్నిధిలో..జనసేన ఇన్ చార్జ్ లక్ష్మన్న





మంత్రాలయం, మార్చి 15(శ్రీచక్ర) : పిఠాపురం నియోజకవర్గ చిత్రాడ లో జరిగిన జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవంలో మంత్రాలయం నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్ చార్జ్ వాల్మీకి లక్ష్మన్న పాల్గొన్నారు. అనంతరం రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్, పోలవరం ఎమ్మెల్యే బాలరాజు, అలాగే అళగడ్డ ఇన్ చార్జ్ మైలేరి మల్లయ్య తో కలిసి ముచ్చటించారు. అనంతరం ఆయన అక్కడ నుంచి అన్నవరం చేరుకుని సత్య దేవుడిగా పిలువ బడుతున్న శ్రీ సత్యనారాయణ స్వామిని దర్శించుకున్నారు. ఆయన వెంట మంత్రాలయం నియోజకవర్గంలోని జనసేన కౌతాళం మండల నాయకులు బదినాల గ్రామం ఎస్ చిన్న,కోసిగి మండల నాయకులు ఈ రెడ్డి, వందగల్లు వీరేష్, కే విశ్వనాథ్ పాల్గొన్నారు.

# అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థకు ఏర్పాట్లు

## -వైస్సార్సీపీ మండల ఉపాధ్యక్షులు, సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య



మంత్రాలయం, మార్చి 15(శ్రీచక్ర) :మండల కేంద్రంలోని రామచంద్రనగర్ కాలనీలోని సెల్ టవర్ ఏరియాలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ కు శ్రీకారం చుట్టినట్లు వైస్సార్సీపీ మండల ఉపాధ్యక్షులు, సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య తెలిపారు. శనివారం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి, రాంపురం రెడ్డి సోదరుల ఆదేశాల మేరకు ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వెంకటరాముడు తో కలిసి స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపిపి గిరిజమ్మ సూచన మేరకు మండల గ్రాంట్ కింద రూ. 17 లక్షల రూపాయలతో అడుగు ఎత్తు పైపులతో 500 మీటర్లు మేరా డ్రైనేజీ వ్యవస్థకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. త్వరలో భూమి పూజ చేసిన అనంతరం పనులు మొదలు పెడతామని చెప్పారు.

# కాళ్లూ చేతులూ కట్టేసి..తలలు బకెట్లలో ముంచేసి ఇద్దరు కుమారులను చంపేసిన.. తండ్రి ఉరి వేసుకొని ఆత్మహత్య

## పిల్లలు పోటీ ప్రపంచంలో రాణించలేకపోతున్నారని సూసైడ్ నోట్ వానపల్లి చంద్రశేఖర్, భార్య తనూజ

సర్పవరం జంక్షన్ : బిడ్డలను కంటికి రెప్పలా కాపాడాల్సిన తండ్రే కాలయముడిగా మారాడు. అత్యంత క్రూరంగా వారి జీవితాలను చిదిమివేశాడు. కాళ్లూ చేతులను తాళ్లతో కట్టేసి, నీళ్ల బకెట్లలో తలలు ముంచి ఊపిరి తీశాడు. ఆనక తానూ ఆత్మహత్య చేసుకున్నాడు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగం, సొంతిల్లు, మంచి కుటుంబం ఉన్నా, ఈ పోటీ ప్రపంచంలో తన పిల్లలు రాణించలేరని, దీంతో వారిని చంపేసినట్లు సూసైడ్ నోట్‌లో పేర్కొన్నాడు. హోలీ పండుగ రోజు కాకినాడలోని సుబ్బారావునగర్‌లో జరిగిన ఈ దారుణం తీవ్ర విషాదాన్ని నింపింది. సర్పవరం సీఐ పెద్దిరాజు కథనం మేరకు.. పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడేనికి చెందిన వానపల్లి చంద్రకిశోర్ కాకినాడ జిల్లా వాకలపూడిలోని ఓఎన్‌జీసీ కార్యాలయంలో అసిస్టెంట్ ఎకౌంటెంట్‌గా పని చేస్తున్నాడు.

## ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను పాటించాలి

### కర్నూలు ట్రాఫిక్ సిఐ మన్సురుద్దీన్



కర్నూలు, మార్చి 15 (శ్రీచక్ర): కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు కర్నూలు డిఎస్పీ బాబు ప్రసాద్ ఆధ్వర్యంలో కర్నూలు పట్టణంలో పాఠశాలలు, కళాశాలల విద్యార్థులను తీసుకెళ్లే బస్సులు, ఆటోలు కలిగిన 350 మంది డ్రైవర్లకు రహదారి భద్రత నిబంధనలపై శనివా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కర్నూలు నాల్గవ పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలోని వక్కెరవాగు దగ్గర ఉన్న ఫంక్షన్ హాల్ లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా కర్నూలు ట్రాఫిక్ సిఐ మన్సురుద్దీన్ మాట్లాడుతూ వాహనం నడిపే సమయంలో డ్రైవర్లు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. వాహనదారు లు తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, నిబంధ నలు అతిక్రమించ రాదని, సురక్షితంగా గమ్యస్థానాలకు చేరాలని సూచించారు. మద్యం తాగి వాహనాలు నడపకూడదన్నారు. డ్రైవర్లకు డ్రైవింగ్‌లో 5 సంవత్సరాల అనుభవం ఉండాలన్నారు. డ్రైవింగ్ లైసెన్సులు , ఫిట్‌నెస్ సర్టిఫికేట్ లు కలిగి ఉండాలన్నారు. అత్యవసర , ప్రమాద సమయాలలో ఎలాంటి చర్యలు తీసుకోవాలో అవగాహన చేశారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలన్నారు.

## నగరపాలక మొండి బకాయిలపై ఉక్కుపాదం

### దీర్ఘకాలికంగా బకాయిలు చెల్లించని గృహాల కొళాయిలు కట్ నగరపాలక అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ



కర్నూలు, మార్చి 15 (శ్రీచక్ర): నగరపాలక సంస్థకు దీర్ఘకాలికంగా పన్నులు చెల్లించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న బకాయిదారులపై కఠినంగా వ్యవహరించాలని నగరపాలక అదనపు కమిషనర్ ఆర్.జీ.వి. కృష్ణ సిబ్బందిని ఆదేశించారు. శనివారం ఆయన టెలికాన్ఫరెన్స్ ద్వారా ఆర్వోలు, రెవెన్యూ ఇంస్పెక్టర్లు, ప్రత్యేక అధికారులు, ఏఈలు, అడ్మిన్, ఎమినిటీస్ కార్యదర్శులతో పన్ను వసూళ్లపై సమీక్షించారు. అంతకన్నా ముందు నగరపాలక కార్యాలయంలోని పన్ను వసూళ్ళ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నగరాభివృద్ధికి పన్నులు ఎంతో కీలకమైనవని, అవి లేకపోతే నగరంలో మౌలిక సదుపాయాలు కల్పించడం అసాధ్యమన్నారు. ఆస్తి పన్ను చెల్లింపునకు ఎటువంటి గడువు, రాయితీ లేదని, తక్షణమే గృహా యజమానులు, వాణిజ్య దుకాణాల వ్యాపారస్తులు పన్నులను చెల్లించాలని కోరారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇప్పటికే మొండిబకాయి దుకాణాలను సీజ్ చేశామని, అలాగే 64 తాగునీటి కొళాయి కనెక్షన్లను కట్ చేశామని తెలిపారు. ప్రజలను ఇబ్బంది పెట్టడం మా ఉద్దేశ్యం కాదని, ప్రజల కోసమే తమ తపన అని స్పష్టం చేశారు. ఆస్తి పన్నులు 58.41 శాతం, కొళాయి చార్జీలు 25.98 శాతం వసూళ్ళు పూర్తి అయిందని వెల్లడించారు. నగర ప్రజలు సత్వరమే పన్నులు చెల్లించి, నగరాభివృద్ధికి తోడ్పాటు అందించాలని అదనపు కమిషనర్ కోరారు. కార్యక్రమంలో మేనేజర్ యన్.చిన్నరాముడు, ఆర్వో జునైద్, తదితరులు పాల్గొన్నారు.

## ఏపియుడబ్ల్యూజే 2025 డైరీ ఆవిష్కరణ చేసిన ప్రదీప్ రెడ్డి




మంత్రాలయం, మార్చి 15(శ్రీచక్ర) : 2025 ఏపియుడబ్ల్యూజే డైరీ ని వైకాపా జిల్లా ఉపాధ్యక్షులు, మంచాల సింగిల్ విండో మాజీ అధ్యక్షులు ప్రదీప్ రెడ్డి ఆవిష్కరించారు. శనివారం ఎమ్మిగనూరు లో భీమ నిలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు ప్రదీప్ రెడ్డి ఏపియుడబ్ల్యూజే డైరీ ని జర్నలిస్టుల అధ్వర్యంలో ఆవిష్కరించారు. అనంతరం ఏపియుడబ్ల్యూజే కమిటీ సభ్యులు ప్రదీప్ రెడ్డి ని శాలువ కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. విలేకరులకు అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపియుడబ్ల్యూజే తాలుకా అధ్యక్షులు వగరూరు జయరాజ్, ప్రధాన కార్యదర్శి హుశేని, కోశాధికారి షాబువలి, కార్యనిర్వాహక కార్యదర్శి సూర్యనారాయణ చార్యులు ,సాగర్, మండల అధ్యక్షులు భీమరాయ, నాగరాజు, శివ రాం, వడ్డే వెంకట్ తదితరులు ఉన్నారు.

# ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించాలి

### ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతి లాల్ దండే






కర్నూలు, మార్చి 15 (శ్రీచక్ర): ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించాలని జిల్లా ఇన్చార్జి ఆఫీసర్, రహదారులు, భవనాలు, రవాణా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతి లాల్ దండే ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నగరం లోని కొండారెడ్డి బురుజు ఎదురుగా ఉన్న ఓపెన్ ఎయిర్ ఆడిటోరియం లో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం గురించి అవగాహనా కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమం లో జిల్లా ఇన్చార్జి ఆఫీసర్ మరియు రహదారులు, భవనాలు, రవాణా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతిలాల్ దండే, జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా, జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య గారు, ట్రైనీ కలెక్టర్ చల్లా కళ్యాణి గారు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రటరీ మాట్లాడుతూ 30 ఏళ్ల క్రిందట మన ఇంటికి పెద్దవారు వచ్చినప్పుడు గొడుగు, చేతి సంచి, ఇత్తడి మరచెంబు తో వచ్చేవారని, ప్రస్తుత కాలంలో అవన్నీ వెళ్లిపోయి, వాటి స్థానంలో ప్లాస్టిక్ ఆక్రమించి, ప్లాస్టిక్ సంచులు , ప్లాస్టిక్ నీటి బాటిళ్లు వచ్చాయన్నారు.. ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలను ఆయన వివరిస్తూ, ప్లాస్టిక్ కొన్ని వందల సంవత్సరాల తరువాత కూడా నిర్వీర్యం కాకుండా అలాగే ఉండిపోతుందన్నారు.. అందువల్ల ప్లాస్టిక్ అవశేషాలు మనం తినే అన్ని రకాల ఆహార పదార్థాల లో చేరి, చాలా రకాల జబ్బులు వస్తున్నాయని తెలిపారు. కాబట్టి ప్లాస్టిక్ ను మన దైనందిక జీవితం నుండి నిషేధించుకోవాలని ఆయన కోరారు. ప్లాస్టిక్ కవర్ల వినియోగాన్ని పూర్తిగా మానేయాలన్నారు. ప్లాస్టిక్ ను భూమిపై పడవేయకుండా తిరిగి ఉపయోగించుకునే విధంగా చర్యలు కూడా చేపట్టాలని, మార్కెట్ కు వెళ్ళినప్పుడు చేతి సంచిని తీసుకుని వెళ్లాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెలా మూడవ శనివారం ఒక్కో అంశంతో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని, ఇందులో భాగంగా ఈ రోజు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను నివారించండి- పునర్వినియోగాన్ని ప్రోత్సహించండి అన్న అంశంతో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామాలు ,వార్డులలో నిర్వహించుకుంటున్నామని తెలిపారు. ప్లాస్టిక్ వాడకం వల్ల పర్యావరణానికి, జీవరాశులకు, ఆరోగ్యానికి చాలా నష్టం కలుగుతుందన్నార..ప్లాస్టిక్ దుష్ప్రభావం సముద్ర జలాలను కూడా ప్రభావితం చేస్తోందని, ప్లాస్టిక్ వల్ల నేల, నీరు కలుషితం అవుతున్నాయని తెలిపారు...ప్లాస్టిక్ దుష్ప్రభావాలు ఆహారంపై కూడా పడడం వల్ల క్యాన్సర్ లాంటి జబ్బులు వస్తున్నాయని కలెక్టర్ తెలిపారు.. ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించి, పర్యావరణాన్ని కాపాడటం మన బాధ్యత అని కలెక్టర్ ప్రజలకు పిలుపునిచ్చారు..అనంతరం ప్రిన్సిపల్ సెక్రటరీ, జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా సమావేశంలో పాల్గొన్న ప్రజల చేత ప్రతిజ్ఞ చేయించి, కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన పోస్టర్ ను ఆవిష్కరించారు. స్వయం సహాయక సంఘాల మహిళలు తయారుచేసిన ప్లాస్టిక్ ఫ్రీ భోజన ప్లేట్లు,నేలను శుభ్రం చేసే ప్లాస్టిక్ ఫ్రీ మాప్ లు తదితర వస్తువుల ప్రదర్శనను తిలకించారు..తదుపరి ఓపెన్ ఎయిర్ ఆడిటోరియంలో మొక్కలు నాటి, కొండా రెడ్డి బురుజు దగ్గర స్వచ్ఛతా కార్యక్రమం లో పాల్గొని రోడ్లను శుభ్రపరిచారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, రోడ్లు భవనాల శాఖ ఎస్.ఈ. మహేశ్వర రెడ్డి , ఈఈ సురేష్ , డి. టి.సి శాంతి కుమారి ,ఆర్.టి.ఓ బర్కత్ చౌహాన్, , హెల్త్ ఆఫీసర్ విశ్వేశ్వర రెడ్డి, కర్నూలు ఆర్డిఓ సందీప్ కుమార్ ,పత్తికొండ ఆర్డీవో భరత్ నాయక్, సంబంధిత అధికారులు, స్వయం సహాయక సంఘాల మహిళలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లాలో ముఖ్యమైన రోడ్ల నిర్మాణాలు అవసరం ఉంటే ప్రతిపాదనలు పంపండి

### జిల్లాలో మిషన్ పాట్ హోల్ కింద పెండింగ్ లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయండి
### రహదారులు, భవనాలు, రవాణా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతిలాల్ దండే





కర్నూలు, మార్చి 15 (శ్రీచక్ర): జిల్లాలో ముఖ్యమైన రోడ్ల నిర్మాణాలు అవసరం ఉంటే ప్రతిపాదనలు పంపాలని రహదారులు, భవనాలు, రవాణా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతిలాల్ దండే ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో రహదారులు, భవనాలు మరియు రవాణా శాఖలో చేపడుతున్న రోడ్ల నిర్మాణాలు, ఇతర అంశాలపై అధికారులతో ప్రిన్సిపల్ సెక్రటరీ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రటరీ మాట్లాడుతూ జిల్లాలో ఏవైనా ముఖ్యమైన రోడ్ల నిర్మాణాలు చేయాల్సి ఉంటే జిల్లా కలెక్టర్ ద్వారా ప్రతిపాదనలు పంపిస్తే మంజూరుకు చర్యలు తీసుకుంటామని అధికారులకు సూచించారు..రాష్ట్రంలో క్రిటికల్ గా ఉన్న రోడ్ల నిర్మాణాలకు నిధుల మంజూరు చేయాలని ముఖ్యమంత్రిని కోరామని, త్వరలో నిధులు మంజూరు అయ్యే అవకాశం ఉందని ప్రిన్సిపల్ సెక్రటరీ పేర్కొన్నారు. జిల్లాలో మిషన్ పాట్ హోల్ కింద రూ.19.52 కోట్ల తో 822 కిలోమీటర్లలో జరుగుతున్న పనులకు సంబంధించి, ఇప్పటివరకు 798 కిలోమీటర్ల మేరకు పనులు పూర్తి చేసి 97 శాతం పనులు పూర్తి చేశారని, పెండింగ్ లో ఉన్న పనులను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని ప్రిన్సిపల్ సెక్రటరీ ఆర్ అండ్ బి ఎస్ఈ ని ఆదేశించారు. సి కేటగిరి లో నాబార్డ్ , ఎస్వెచ్ ప్లాన్, ఎండీఆర్ ప్లాన్, అదనపు ఎండీఆర్ ప్లాన్ కింద 28 పనులకు గాను 250 కిలోమీటర్లకు 101.51 కోట్ల రూపాయలతో ప్రతిపాదనలు పంపడం జరిగిందని ఆర్ అండ్ బి ఎస్ఈ ప్రిన్సిపల్ సెక్రెటరీ దృష్టికి తీసుకొని వచ్చారు. ఎన్ హెచ్ 340 సి కి సంబంధించి 2.34 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణపు పనులను జాయింట్ కలెక్టర్, కర్నూలు మునిసిపల్ కమిషనర్ల తో సమన్వయం చేసుకోవాలని ప్రిన్సిపల్ సెక్రెటరీ సంబంధిత అధికారిని ఆదేశించారు. రవాణా శాఖ కి సంబంధించి డ్రైవర్ ల అవసరం పెద్ద ఎత్తున ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరానికి 10 వేల మంది డ్రైవర్లను శిక్షణ ఇవ్వాలని నిర్ణయించడం జరిగిందన్నారు..ఇందులో భాగంగా ఇన్స్టిట్యూట్ ఫర్ డ్రైవర్స్ ట్రైనింగ్ అండ్ రీసెర్చ్ ను ప్రభుత్వం ఏర్పాటు చేసే ఆలోచనలో ఉందన్నారు.. ఆటోమేటెడ్ టెస్టింగ్ ట్రాక్స్ ను కూడా ప్రమోట్ చేస్తున్నామన్నారు..వాహనాల రిజిస్ట్రేషన్ లలో పెండింగ్ లేకుండా చూసుకోవాలని, ఎన్ఫోర్స్మెంట్, రిజిస్ట్రేషన్ అంశాలపై నివేదిక ఇవ్వాలని ప్రిన్సిపల్ సెక్రటరీ డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ ఆఫ్ కమీషనర్ ను ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య, ఆర్ అండ్ బి ఎస్ఈ మహేశ్వర రెడ్డి, డిటిసి శాంతకుమారి, నేషనల్ హైవే ఎస్ డి సి సునీత తదితరులు పాల్గొన్నారు...

# ఈ నెల 16,17 వ తేదీన ఎపిపిఎస్సీ పరీక్షలు

హాజరు కానున్న అభ్యర్థులు
ఎఫ్ఆర్ఓ పరీక్షకు 1250 మంది అభ్యర్థులు
ఎన్టీఆర్ వైద్య యూనివర్సిటీలో జూనియర్ అసిస్టెంట్లు పరీక్షకు 393 మంది అభ్యర్థులు
పరీక్ష కేంద్రాల్లోనికి మొబైల్ ఫోన్స్, ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించబడవు
పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి:జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య





కర్నూలు మార్చి,15 (శ్రీచక్ర): ఎపిపిఎస్సీ పరీక్షలు నిర్వహణకు పగడ్బంది ఏర్పాట్లు చేయాలని జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఏపీపీఎస్సీ వారు ఫారెస్ట్ డిపార్ట్మెంట్ లోని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్, ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీలోని జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగాల కొరకు నిర్వహించె ఎగ్జామినేషన్స్ కు సంబంధించి సంబంధిత అధికారులతో జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి. నవ్య సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ 16 వ తేదీన నిర్వహించే ఫారెస్టు రేంజ్ అధికారి పరీక్షకు1250 మంది హాజరు కానున్నారని, 17 వ తేదీన నిర్వహించే ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ లో ఖాళీగా ఉన్న జూనియర్ అసిస్టెంట్లకు 393 మంది అభ్యర్థులు హాజరు కానున్నట్లు తెలిపారు. అభ్యర్థులు ఉదయం 8 నుండి 9 గంటల వరకు మాత్రమే (గ్రేస్ పిరియడ్ తో కలిపి) పరీక్షా కేంద్రాలకు అనుమతిస్తారని చెప్పారు. అభ్యర్థులు తమ వెంట హాల్ టికెట్ తో పాటు ఏదైనా ఒక గుర్తింపు కార్డు తీసుకురావాలని పేర్కొన్నారు.ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీలో జూనియర్ అసిస్టెంట్ల ఉద్యోగుల కొరకు కర్నూలులోని నంద్యాల చెక్పోస్ట్ దగ్గర గల అయాన్ డిజిటల్ ఇనిస్ట్యూట్ లో పరీక్షలు జరుగుతాయని, ఉదయం 9.30 నుండి 12 గంటల వరకు ఉంటుందని, మధ్యాహ్నం 2.30 గంటల నుండి 5 గంటల వరకు ఉంటుందని ఎపిపిఎస్సీ అసిస్టెంట్ సెక్రటరీ వెంకట్రావు వివరించారు. మధ్యాహ్నం పరీక్షకు 1.00 గంట నుంచి 2 గంటల వరకు మాత్రమే (గ్రేస్ పిరియడ్ తో కలిపి) పరీక్షా కేంద్రంలో అనుమతిస్తారని వివరించారు. మొబైల్ ఫోన్లు ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించరాదని, ఇన్విజిలేటర్లు వద్ద కూడా మొబైల్ వుండరాదని చెప్పారు. ఎలక్ట్రానిక్ వస్తువులు అనుమతించబడవని జాయింట్ కలెక్టర్ తెలియజేశారు. అయాన్ డిజిటల్ ఇనిస్ట్యూట్, పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల, ఎమ్మిగనూరు లోని సెయింట్ జోసెఫ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎఫ్ఆర్ఓ పరీక్షలు ఆన్ లైన్ లో జరుగుతాయన్నారు. హాల్ టికెట్ లలో ఉన్న సూచనలు అభ్యర్థులు తప్పనిసరిగా పాటించాలని కోరారు. పరీక్ష కేంద్రాలు వద్ద ప్రథమ చికిత్స ఏర్పాట్లు చేయాలని అంబులెన్సును కూడా అందుబాటులో ఉంచుకోవాలని వైద్యాధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని ఏపీ ఎస్పిడిసియల్ వారిని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ సి.వెంకటనారాయణమ్మ, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి, ఏపీ ఎస్పీడీసీఎల్ సిబ్బంది, పోలీస్ శాఖ వారు,ఎపిపిఎస్సీ అసిస్టెంట్ సెక్రటరీ ఎన్ వెంకట్రావు,సెక్షన్ ఆఫీసర్ ఆర్ వి రమణ, ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్, సెక్షన్ ఇన్చార్జ్ లు, తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఉచిత పల్లె వెలుగు ప్రయాణం



కర్నూలు, మార్చి 15 (శ్రీచక్ర): ఈ నెల 17 నుండి 31 వరకు జరుగు యస్.యస్.సి. పబ్లిక్ పరీక్షలు వ్రాయబోవు విద్యార్థినీ, విద్యార్థుల సౌకర్యార్థం ఆంధ్ర ప్రదేశ్ ప్రజా రవాణా విభాగము విద్యార్థినీ విద్యార్థుల నివాసస్థానం నుండి పరీక్షాకేంద్రం వరకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిందని డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ సుధారాణి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 17 నుండి 31 వరకు జరుగు యస్.యస్.సి. పబ్లిక్ పరీక్షలు వ్రాయబోవు విద్యార్థినీ, విద్యార్థులు, తమ వద్ద బస్సు పాసు లేనప్పటికీ, తమ ఒరిజినల్ హాల్ టిక్కెట్లు సర్వీసు కండక్టరు గారికి చూపి, అన్ని పల్లెవెలుగు (ఆర్డినరీ), అల్ట్రా పల్లెవెలుగు (ఆర్డినరీ) బస్సులలో తమ నివాస స్థానం నుండి పరీక్షాకేంద్రం వరకు మరియు పరీక్షా కేంద్రం నుండి తిరిగి తమ నివాస స్థానానికి ఉచితంగా ప్రయాణించవచ్చున్నారు. ఈ ఉచిత ప్రయాణ సౌకర్యం మార్చి 17 నుండి 31 మార్చి వరకు కేవలం పరీక్షా దినములలో, పరీక్షా సమయాలలో మాత్రమే ఉంటుందన్నారు. ఒకవేళ ప్రభుత్వం 17 నుండి 31 వరకు, ఏరోజునైనా సెలవుగా ప్రకటించినా, ఆ రోజుల్లో పరీక్ష ఉంటే, ఈ ఉచిత ప్రయాణం అనుమతించబడును. యస్.యస్.సి. పబ్లిక్ పరీక్షలు వ్రాయబోవు విద్యార్థినీ, విద్యార్థులు ఈ ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# జీలుగుమిల్లి లో స్వచ్ఛంద్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమం



జీలుగుమిల్లి మార్చి15 ( శ్రీ చక్ర) ఏలూరు జిల్లా జీలుగుమిల్లి గ్రామంలో పర్యావరణ పరిరక్షణ కోసం ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని మండల ప్రత్యేక అధికారి (డి ఎల్ పి ఓ) మహ్మద్ రజాఉల్ల పిలుపునిచ్చారు.శనివారం జీలుగుమిల్లి లో ఏర్పాటు చేసిన స్వచ్ఛంద్ర,స్వర్ణాంధ్ర కార్యక్రమం లో ఆయన పాల్గొన్నారు. ఈ సంధర్బంగా జాతీయ రహదారి పై ప్లాస్టిక్ ను నిషేధించాలని ప్లకార్డులను ప్రదర్శించారు.అనంతరం చుట్టూ ప్రక్కల ఉన్న దుకాణాదారులకు ప్లాస్టిక్ నిషేధం పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలోఎంపిడిఓ కె.వెంకటలక్ష్మి,ఇఓ పి ఆర్ డి నిఖిల్ మధుశరణ్,సర్పంచ్ చిర్రీ.జగదాంబ,అంగన్వాడి సూపర్వైజర్ లక్ష్మీదేవమ్మ,పంచాయితికార్యదర్శిలు,సచివాలయ పాల్గొన్నారు..

## ఎస్ డబ్ల్యూ పి ఎస్ షెడ్ లోనికి వానపాములు విడుదుల ఎస్ డబ్ల్యూ పి ఎస్ షెడ్లను అందుబాటులోకి తీసుకునిరావాలి






కోట మార్చి 15 (శ్రీచక్ర) : కోట మండలంలోని తిమ్మనాయుడు పాలెం పంచాయతీలో ఎస్ డబ్ల్యూ పి ఎస్ షెడ్ నందు అధికారులు వానపాములును వదిలారు.ఈ సందర్బంగా శనివారం డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ డి పి ఆర్పీ శిరీష,వి ఓ పి ఆర్డీ వై.వేణు ఆధ్వర్యంలో తనిఖీ చేయడం జరిగింది.ఘన వ్యర్థాలు నుండి ఏ విధంగా సంపద సృష్టించాలో వివరించారు.ఎలాంటి రసాయనాలు కలపకుండా ఆర్గానిక్ పంటలు పండించే విధంగా సహజ ఎరువులను ఏ విధంగా ఈ ఘన వ్యర్థాలను నుండి తయారవ్వాలో పలు సూచనలు, సలహాలును అందించారు.ప్రతిఒక్కరూ ఎస్ డబ్ల్యూ పి ఎస్ షెడ్లను అందుబాటులోకి తీసుకుని రావలెను.ఈ కార్యక్రమంలో వి ఓ పి ఆర్డీ యోకొల్లు. వేణు,పంచాయతీ కార్యదర్శులు నెలవల. రాజశేఖర్,రియాజుద్దిన్,తిమ్మనాయుడు పాలెం పంచాయతీ సెక్రటరీ రాజశేఖర్, ఐ.సుజనప్రియ,స చివాలయం,పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి బీద రవిచంద్ర ని కలిసిన కోట టీడీపీ నాయకులు



కోట మార్చి 15 (శ్రీచక్ర) : ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎన్నికైన బీద రవిచంద్ర ను ఆయన నివాసంలో కోట మండలానికి చెందిన పలువురు టీడీపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలు,శాలువాలు కప్పి అభినందనలు తెలిపారు.అనంతరం ఎమ్మెల్సీ బీద రవిచంద్ర కోట టీడీపీ నాయకులుతో ప్రస్తుత రాజకీయాలను గూర్చి అడిగి తెలుసుకున్నారు.కలిసిన వారిలో గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్,తిరుపతి జిల్లా మైనారిటీ అధ్యక్షులు షేక్ జలీల్ అహ్మద్,టీడీపీ సీనియర్ నాయకులు నెల్లూరు. మోహన్ రెడ్డి,వెంకన్నపాలెం సర్పంచ్ కోకర్ల.మధు యాదవ్,కోట ఎంపిటిసి లు దారా. సురేష్ , షేక్.షంషుద్దిన్,షేక్ మస్తాన్ బాష,నౌషద్ బాష,మస్తాన్ బాష,తదితరులు ఉన్నారు.



# యువత స్వచ్ఛత వైపు పయనించాలి

**విక్రమ సింహపురి యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ అల్లం శ్రీనివాసరావు**
**ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా స్వచ్ఛ ఆంధ్ర ర్యాలీ**
**హాజరైన జిల్లా కలెక్టర్ ఆనంద్, కమిషనర్ సూర్యతేజ**

శ్రీచక్ర ప్రతినిధి నెల్లూరు, మార్చి 15యువత స్వచ్ఛత వైపు పయనిస్తూ పదిమందికి అవగాహన కల్పించాలని విక్రమ సింహపురి యూనివర్సిటీ వైస్ ఛాన్సెలర్ అల్లం శ్రీనివాసరావు పిలుపునిచ్చారు.స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం విక్రమ సింహపురి యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ విభాగం, కేంద్ర యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో విఆర్సి నుంచి స్వచ్ఛ ఆంధ్ర ర్యాలీని యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ అల్లం శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ ఆనంద్, మునిసిపల్ కమిషనర్ సూర్య తేజ ప్రారంభించారు. విక్రమసింహపురి యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ అల్లం శ్రీనివాసరావు మాట్లాడుతూ స్వాతంత్ర్యం కంటే స్వచ్ఛత ముఖ్యమని జాతిపిత గాంధీజీ సూక్తిని ఈ సందర్భంగా గుర్తుచేశారు.దీనిని బట్టి స్వచ్ఛత గొప్పతనం తెలుస్తుందన్నారు. యువత అందరూ ఆరోగ్య భారత్, వికసిత్ భారత్ లక్ష్యాల సాధనలో కీలక భూమిక పోషించాలని పిలుపునిచ్చారు. మన పరిసరాలు పరిశుభ్రంగా వుంటే ఆరోగ్యం బాగుంటుందని, ఆరోగ్యం బాగుంటే ఆలోచనలు మంచిగా వుంటాయని ఉద్బోదించారు. యువత స్వచ్ఛత వైపు పయనిస్తూ పదిమందికి అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర సిద్ధించి 2047కు భారతదేశానికి వంద సంవత్సరాలు పూర్తవుతుందని, భారతదేశంలో 150 కోట్ల మంది జనాభా ఉన్నారని, ఇందులో 40 నుండి 50 కోట్ల మంది యువత ఉన్నారని, ఈ మానవ వనరులు మన దేశ సంపదని, ఈ వనరులను జాగ్రత్తగా తీర్చిదిద్దుకోవాలని సూచించారు. ప్రపంచంలోనే భారత ఆర్థిక వ్యవస్థను ముందంజలో నిలిపేందుకు ప్రధానమంత్రి కృషి చేస్తున్నారని చెప్పారు. ఇదే స్ఫూర్తితో భారతదేశాన్ని స్వచ్ఛత వైపు నడిపించేందుకు యువత కృషి చేయాలని పిలుపునిచ్చారు.జిల్లా కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ సమాజంలో సేవాకార్యక్రమాలు చేపట్టడం, దేశ అభివృద్ధిలో



భాగస్వామ్యం కావడం ఎన్ఎస్ఎస్ విద్యార్థులకే లభిస్తుందని, ఇది గొప్ప మధురానుభూతినిస్తుందని కలెక్టర్ చెప్పారు. తాను కూడా కాలేజీ రోజులలో ఔరా లో ఉత్సాహంగా పాల్గొనే వాడినని, మీతో కలసి పాల్గొంటే కాలేజీ రోజులు గుర్తుకు వస్తున్నాయన్నారు. మీరు చేసే ఈ చిరు ప్రయత్నాలతో దేశాన్ని ముందుకు తీసుకు వెళ్ళ వచ్చన్నారు. మానవనరుల తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని, చిన్నప్పటి నుంచే స్వచ్ఛ కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గోవాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో పలు సంస్థలు కలిసిపనిచేసినప్పుడే స్వచ్ఛభారత్, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకెళ్లవచ్చన్నారు.ఈ కార్యక్రమ స్ఫూర్తితో తమ సొంత గ్రామాల్లో కూడా ఎన్ఎస్ఎస్ విద్యార్థులు స్వచ్ఛ అవగాహన కార్యక్రమాలు నిర్వహించి స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంలో ప్రధాన పాత్ర పోషించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. నెల్లూరు మున్సిపల్ కమిషనర్ సూర్యతేజ మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని విక్రమసింహపురి యూనివర్శిటీ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున చేపట్టడం చాలా మంచి పరిణామన్నారు. ఎన్ఎస్ఎస్లో భాగస్వామ్యమై సమాజహితం కోసం కార్యక్రమాలు చేపట్టడం ఒక మంచి అనుభూతిగా కమిషనర్ చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛభారత్, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలకు అత్యంత ప్రాధాన్యత




ఇస్తున్నాయని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెలా మూడోశనివారం ఒక్కొక్క థీమ్తో కార్యక్రమాలు నిర్వహిస్తుందని, ఈ వారం సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధానికి అవగాహన కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. నెల్లూరు నగరంలోని 54 డివిజన్లలో స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహించినట్లు చెప్పారు. మనమంతా పరిశుభ్రతలో భాగస్వామ్యం కావాలని సూచించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నుంచి ప్రత్యామ్నయ వస్తువులను వినియోగిస్తూ మనచుట్టుపక్కల అందరికి అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. నెల్లూరులో వేస్ట్ ఎనర్జీ ప్లాంటును ప్రభుత్వం మంజూరు చేసిందని, ఒకటిన్నర సంవత్సరంలోనే ఈ ప్లాంటు నిర్మాణాన్ని పూర్తి చేసి విద్యుత్ ఉత్పత్తి చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. నెల్లూరులో ఇక నుంచి డంపింగ్ యార్డు కూడా ఉండదని చెప్పారు. తడి చెత్త, పొడిచెత్త వేరుచేయడం కూడా చాలా ముఖ్యమని, మైక్రో ప్లాస్టిక్ వలన మన ఆరోగ్యానికి అత్యంత ప్రమాదకరని పేర్కొన్నారు. స్వచ్ఛత కార్యక్రమాల్లో ప్రభుత్వంతో పాటు ప్రజలందరూ కూడా భాగస్వామ్యం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో విక్రమ సింహపురి యూనివర్సిటీ రిజిస్ట్రార్ సునీత, ప్రిన్సిపల్ సిహెచ్ విజయ, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ అల్లం ఉదయభాస్కర్, నెహ్రూ యువ కేంద్ర జిల్లా యూత్ కో ఆర్డినేటర్ మహేందర్ రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విష్ణు ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ (అటానమస్) లో ముగిసిన స్మార్ట్ సస్టైనబుల్ ఎనర్జీ సిస్టమ్స్ (ఐసీస్సెస్ 2025) రెండవ అంతర్జాతీయ సదస్సు.





భీమవరం మార్చి 15 (శ్రీచక్ర )డాక్టర్ బి.వీ.రాజు ఫౌండేషన్ మరియు శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ వారి విష్ణు ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ లోని ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో స్మార్ట్ మరియు సస్టైనబుల్ ఎనర్జీ సిస్టమ్స్ (ఐసీస్సెస్ 2025) అనే అంశంపై రెండు రోజుల (14-15 మార్చి 2025) రెండవ అంతర్జాతీయ సదస్సు వర్చ్యువల్ మోడ్ లో నిర్వహించబడిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మంగం వేణు శనివారం తెలిపారు.ఈ సందర్భంగా, ప్రిన్సిపాల్ డాక్టర్ మంగం వేణు అధ్యక్ష ప్రసంగాన్ని అందిస్తూ, సస్టైనబుల్ ఎనర్జీ పరిశోధన మరియు సహకార వ్యవస్థల ప్రాముఖ్యతను వివరించారు. ఈ రెండు రోజుల సదస్సు యొక్క ప్రధాన ఉద్దేశ్యం పరిశోధకులు, విద్యావేత్తలు మరియు పరిశ్రమ నిపుణులకు స్మార్ట్ మరియు సస్టైనబుల్ ఎనర్జీ సిస్టమ్స్లోని తాజా ఆవిష్కరణలు, అభివృద్ధులను పంచుకునేందుకు ఒక ఉమ్మడి వేదికపైకి తీసుకురావడం అని తెలిపారు. అనంతరం, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎం. శ్రీలక్ష్మి సత్కార ప్రసంగాన్ని అందిస్తూ, ఈ కాన్ఫరెన్స్ నిర్వాహక బృందం చేసిన కృషిని ప్రశంసించి, యాక్టివ్ పార్టిసిపేషన్కి ప్రోత్సహించారు.ఈ సదస్సు మార్చి 14, 2025న ప్రారంభోత్సవ సమావేశంతో ప్రారంభమైంది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, కర్ణాటక (నిట్ కర్ణాటక, సూరత్కల్) ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ డా. వై. సురేష్ మరియు వెల్లూర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (విట్), వెల్లూర్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డా. సి. ధనంజయులు తమ ప్రసంగాల ద్వారా స్మార్ట్ మరియు సస్టైనబుల్ ఎనర్జీ సిస్టమ్స్లో తాజా పరిణామాలు మరియు భవిష్యత్ దిశలను గురించి విలువైన సమాచారాన్ని అందించారు.ఈ సదస్సు ఆర్గనైజింగ్ చైర్ మరియు కళాశాల ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ ఆర్ వి.డి. రామరావు ఐసీస్సెస్ 2025 ఆతిథ్య సంబంధిత ప్రసంగాన్ని అందించారు. ఈ సందర్భంగా, సదస్సు నిర్వహణకు ప్రోత్సహించిన విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ కె.వి. విష్ణురాజు కి, వైస్ చైర్మన్ శ్రీ. రవిచంద్రన్ రాజగోపాల్ కి, కార్యదర్శి ఆదిత్య విస్సం కి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సదస్సులో టెక్నికల్ చైర్ పర్సన్ మరియు ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ డా. రాజు యడ్ల మాట్లాడుతూ, ఎనర్జీ సిస్టమ్స్లోఏఐ ఏ ఎం ఎల్ స్మార్ట్ గ్రిడ్స్లో ఎనీ, పునరుత్పాదక ఇంధన సాంకేతికతలకు సంబంధించిన ఆరు టెక్నికల్ ట్రాక్లు నిర్వహించబడ్డాయి అని తెలియజేసారు. సదస్సులోని సహకార భావన అంతర్జాతీయ ప్రమాణాలను అభినందించారు. ఈ సదస్సుకు ఐదు దేశాలలోని ఏడు రాష్ట్రాలనుండి వచ్చిన 153 పరిశోధన పత్రాల నుండి 74 మాత్రమే ఎంపిక చేయబడ్డాయని, 200 కంటే ఎక్కువ మంది సభ్యులు వర్చ్యువల్ మోడ్లో పాల్గొన్నారని తెలియజేశారు.ఈ సదస్సులో సావనీర్ విడుదలతో పాటు, వర్చువల్ ఫోటో సెషన్ నిర్వహించబడింది. ఐసీస్సెస్ 2025 కన్వీనర్ డా. ఎస్. రెడ్డి ఖాసిం ఈ సదస్సును సమన్వయం చేయగా, మరో ఐసీస్సెస్ 2025 కన్వీనర్ అయిన డా. ఐ. కాశిరెడ్డి వోట్ అఫ్ థాంక్స్ తెలియజేసారు.మార్చి 15, 2025 న జరిగిన ముగింపు సమావేశంలో ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ వివేకానంద ముఖర్జీ ( ఐఐటి - ఐ ఎస్ ఎం ధనబాద్) హాజరయ్యారు. డాక్టర్ మంగం వేణు (ప్రిన్సిపాల్ విట్ బి , ) ముగింపు వ్యాఖ్యలు అందించగా, ఉత్తమ పరిశోధన పత్రాల ఎంపికను ప్రకటించారు. తదనంతరం ఫీడ్బ్యాక్ సెషన్ నిర్వహించబడింది. ఈ కార్యక్రమం వర్చ్యువల్ ఫోటో సెషన్ మరియు డాక్టర్ ఎస్. రెడ్డి ఖాసిం (కన్వీనర్, ఐసీస్సెస్ 2025) యొక్క ఓట్ అఫ్ థాంక్స్ తో ముగిసింది.ఈ సదస్సులో కన్వీనర్లు డా. ఐ. కాశిరెడ్డి మరియు డా. ఎస్. రెడ్డి ఖాసిం, కో-కన్వీనర్లు: డి. మమత, ఐ.వి.వి. విజేత, కె.ఎన్.ఎస్. దుర్గా ప్రకాశ్, కమిటీ మెంబెర్స్: పి. నవీన్, భాను ప్రియా, ఎం. లావణ్య, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మంగం వేణు, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎం. శ్రీలక్ష్మి, డీన్స్, ఆర్ ఏ డి డీన్ డాక్టర్ ఎన్. పద్మావతి, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, పరిశోధకులు మరియు విద్యార్థులు పాల్గొని ఈ సదస్సును విజయవంతం చేశారు.

## మనందరం సంకల్పించి స్వచ్ఛ గుడివాడను రూపొందించుకుందాం

**ఎమ్మెల్యే వెనిగండ్ల రాము**

**స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర....ప్రతిజ్ఞలో పాల్గొన్న ఎమ్మెల్యే**

గుడివాడ మార్చి 15:ప్రజలందరు కలిసి సంకల్పిస్తేనే స్వచ్ఛ గుడివాడ రూపకల్పన సాధ్యమవుతుందని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు.గుడివాడ పురపాలక సంఘం ఆధ్వర్యంలో మెయిన్ రోడ్డులోని మున్సిపల్ పార్కులో శనివారం నిర్వహించిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పాల్గొన్నారు. ముందుగా మున్సిపల్ ఉద్యోగులు మరియు మెప్మా సిబ్బంది శ్రమదానం చేసి, పార్కులో చెత్తను తొలగించారు.అనంతరం నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞలో ఉద్యోగులతో కలిసి ఎమ్మెల్యే రాము పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ... పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. దానిలో భాగంగా ప్రతిరోజు కొంత సమయం ప్లాస్టిక్ నివారిద్దాం అన్న నినాదంతో రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న అవగాహన కార్యక్రమాల్లో పాల్గొనడం సంతోషకరమన్నారు.ముఖ్యంగా అవగాహన లేమితో కొందరికి ఎక్కడ పడితే అక్కడ చెత్త వెయ్యడం అలవాటుగా మారిందన్నారు. ప్రజలు పాత అలవాట్లను మార్చుకొని పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కలిగి ఉంటే ఎన్నో ప్రయోజనాలు ఉంటాయని ఎమ్మెల్యే రాము అన్నారు.స్వచ్ఛ గుడివాడ రూపకల్పనకు ఎంతో ప్రయత్నిస్తున్నామన్నారు.

## పుట్టినరోజు సందర్భంగా పేదలకు చీరల పంపిణీ అభినందనీయం.

**- శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు**





భీమవరం మార్చి 15.(శ్రీ చక్ర)పాత్రికేయ మిత్రుడు ఆదిత్య బాబి పుట్టినరోజు సందర్భంగా పేద వృద్ధులకు చీరలు ,పండ్లు ఎలిమెంటరీ స్కూల్ విద్యార్థులకు స్నాక్స్ అందించే కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ఆంధ్రప్రదేశ్ శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు క్యాంపు కార్యాలయం నందు వృద్ధులకు ఆయన చేతుల మీదుగా చీరలు, పండ్లు పంపిణీ నిర్వహించారు. ఈ సందర్భంగా మోషేన్ రాజు మాట్లాడుతూ నా బాల్య మిత్రుడు ఆదిత్య బాబి సేవా భావం కలిగిన వ్యక్తి అని, పుట్టినరోజు వేడుకను అభాగ్యులతో నిర్వహించుకోవడం నిజమైన సంతృప్తి అని, బాబీ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తాడేరు రోడ్ లోని జి.ఎం.సి. బాలయోగి మున్సిపల్ ఎలిమెంటరీ స్కూల్ లోని విద్యార్థులకు సంపూర్ణంగాకేకులు,ఐదురకాల స్నాక్స్ అంద చేసామని అల్లు శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో చినిమిల్లి వెంకట్ రాయుడు, తెలంగాణరజకసంఘంనాయకులుఅమనాపు అప్పారావు,గో సంరక్షణ సమితి అధ్యక్షులు సుంకరదాసు, ఉపాధ్యాయులు శ్రీ రంగనాథ్, రంగనాథ్, మావుళ్ళు తదితరులు పాల్గొన్నారు.

## కాళ్లూ చేతులూ కట్టేసి..తలలు బకెట్లలో ముంచేసి ఇద్దరు కుమారులను చంపేసిన.. తండ్రి ఉరి వేసుకొని ఆత్మహత్య

**పిల్లలు పోటీ ప్రపంచంలో**
**రాణించలేకపోతున్నారని సూసైడ్ నోట్**
**వానపల్లి చంద్రశేఖర్, భార్య తనూజ**

సర్పవరం జంక్షన్ : బిడ్డలను కంటికి రెప్పలా కాపాడాల్సిన తండ్రే కాలయముడిగా మారాడు. అత్యంత క్రూరంగా వారి జీవితాలను చిదిమివేశాడు. కాళ్లూ చేతులను తాళ్లతో కట్టేసి, నీళ్ల బకెట్లలో తలలు ముంచి ఊపిరి తీశాడు. ఆనక తానూ ఆత్మహత్య చేసుకున్నాడు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగం, సొంతిల్లు, మంచి కుటుంబం ఉన్నా, ఈ పోటీ ప్రపంచంలో తన పిల్లలు రాణించలేరని, దీంతో వారిని చంపేసినట్లు సూసైడ్ నోట్లో పేర్కొన్నాడు. పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడేనికి చెందిన వానపల్లి చంద్రకిశోర్ కాకినాడ జిల్లా వాకలపూడిలోని ఓఎన్జీసీ కార్యాలయంలో అసిస్టెంట్ ఎకౌంటెంట్గా పని చేస్తున్నాడు. నగరంలోని ఓ ఫ్లాట్లో నివాసం ఉంటున్నాడు. అతనికి భార్య తనూజ, ఒకటో తరగతి చదివే జోషిల్ (7), యూకేజీ చదివే నిఖిల్ (6) పిల్లలున్నారు. వారు సరిగా చదవడం లేదంటూ ఇటీవలే పాఠశాలను మార్పించారు.భార్యను నమ్మించి.. పిల్లల్ని ముంచాడు..: హోలీ సందర్భంగా చంద్రకిశోర్ శుక్రవారం భార్య, పిల్లలను తీసుకుని తమ ఆఫీసులో వేడుకలకు వెళ్లాడు. అక్కడే ఉండాలని పిల్లలకు యూనిఫాం కొలతలు తీయించడానికి టైలర్ వద్దకు తీసుకెళ్తున్నానని, పది నిమిషాల్లో వస్తానని భార్యను అక్కడే ఉండమని చెప్పి వెళ్లాడు. ఎంతసేపటికీ భర్త రాకపోవడం, ఫోన్ చేసినా, ఎత్తకపోవడంతో తనూజ తోటి ఉద్యోగులతో కలిసి ఇంటికి చేరారు.

# స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమములో భాగస్వాములు అవుదాం : డాక్టర్ చప్పిడి బీచ్ , పరిసరాలు పరిశుభ్రంగా ఉంచండి చైత్ర వర్షిని .







రామచంద్రపురం, మార్చి 15(శ్రీచక్ర) స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అవ్వాలని డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు కోరారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా కాకినాడ బీచ్ క్లీనింగ్ ప్రోగ్రాం చేయూత స్వచ్ఛంద సంస్థ మరియు అలయన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ రైన్బో మరియు హోప్ ఫర్ చేంజ్ మరియు పలు స్వచ్ఛంద సంస్థలు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ కలెక్టర్ చైత్ర వర్షిని విచ్చేసి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిసర పరిశుభ్రంగా ఉంచడానికి బాధ్యత వహించాలని అలాగే బీచ్ క్లీనింగ్ ప్రోగ్రామ్కి విచ్చేసిన వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు అందరితో స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. విశిష్ట అతిథిగా అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ పాస్ట్ డైరెక్టర్ మరియు రాష్ట్ర శెట్టిబలిజ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బీచ్ ని పరిశుభ్రంగా ఉంచాలని ప్లాస్టిక్ గాని మరి ఏ విధమైన వ్యర్థాలను బీచ్ లో డైరెక్టా పరవేయకుండా వీలైతే వారు కూడా సంచులు తెచ్చుకోవటం గాని లేకపోతే దగ్గరలో ఉన్న డస్ట్ బిన్లలో అవి వేయటం గాని చేయాలని ప్రజలు ప్రతి ఒక్కరు సహకరించాలని ఈ సందర్భంగా కోరారు. చేయూత స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు రవి మాట్లాడుతూ చాలా సంవత్సరాల నుంచి ఈ బీచ్ క్లీనింగ్ ప్రోగ్రామ్ అనేది చేస్తున్నామని ప్రస్తుతం ఈ నెల రోజుల నుంచి కలెక్టర్ శ్రీ శాన్మోహన్ ఆదేశాల మేరకు ప్రతి ఆదివారం ఈ ప్రోగ్రాం అన్ని స్వచ్ఛందసంస్థలు కలిసి నిర్వహిస్తున్నాయని ముఖ్యంగా బీచ్ ను ప్రతి ఒక్కరు అందంగా ఉంచడానికి సహకరించాలని కోరారు బీచ్ ని అతి సుందరంగా తీర్చిదిద్దటంలో కూటమి ప్రభుత్వం సహకరిస్తుంది ఈ సందర్భంగా తెలియజేశారు కార్యక్రమంలో అలయన్స్ క్లబ్ 106 గవర్నర్ వనం శ్రీనివాసరావు జోన్ చైర్మన్ మరియు హోపర్ చేంజ్ సంస్థ నిర్వాహకులు లక్ష్మీ నాగేంద్ర అలయన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ రెయిన్బో అధ్యక్షురాలు బాల త్రిపుర సుందరి దుర్గాప్రసాద్ మేము సైతం మీకోసం క్లబ్, చేయూత, గ్లోబల్ హెల్పింగ్ ఆర్మీ ఫౌండేషన్, వుయ్ ఆల్ ఫర్ యు ఫౌండేషన్, గివ్ ఏ లిటిల్ హోప్ ఫౌండేషన్, వుయ్ ఉమెన్ ఫర్ ఉమెన్ ఫౌండేషన్, వసంత ఫౌండేషన్ ప్రతినిధులు 106 గవర్నర్ రీజియన్ చైర్మన్,దుర్గ సుభద్ర, లక్ష్మి నాగేంద్ర, సుందరి, స్వరూప్, గణేష్, నాగేంద్ర కళ్యాణ్, అన్వేష్, సత్య కుమారి, సబిత రెడ్డి, చంద్రిక, స్వాతి, విజయ, దుర్గ ప్రసాద్, దీపిక, కుమారి, మణి, శ్రీనివాస్ రెయిన్ బో చిల్డ్రన్ హోమ్ చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## జయకేతనం సభ విజయవంత పై మండల యువత అధ్యక్షులు కూనపురెడ్డి హర్షంసహకరించిన వారందరికీ కృతజ్ఞతలు.



కాజులూరు, మార్చి 15(శ్రీచక్ర) పిఠాపురం నియోజకవర్గం చిత్రాడ నందు శనివారం భారీ స్థాయిలో నిర్వహించిన జయకేతనం సభ విజయవంతంపై కాజులూరు మండల జనసేన యువత అధ్యక్షులు కూనపురెడ్డి శివకృష్ణ హర్షం వ్యక్తం చేశారు. అలాగే కాజులూరు మండలం నుండి భారీ స్థాయిలో సభకు తరలివెళ్లి, తిరిగి క్షేమంగా ఇళ్ళకు చేరి,ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ ఈ సందర్భంగా శివకృష్ణ మాట్లాడుతూ తమ అధినేత , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిలుపుతో రాష్ట్ర నలుమూలల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి సైతం భారీ స్థాయిలో జనసేన శ్రేణులతో పాటు పవన్ కళ్యాణ్ అభిమానులు, వీర మహిళలు, భారీ స్థాయిలో సభకు తరలివచ్చారని, సభా ప్రాంగణం పూర్తిస్థాయిలో జన సైనికులతో నిండిపోయినప్పటికీ , ఎంతో సహనంతో గత సమావేశాలకు భిన్నంగా ఏ విధమైన ఆర్భాటాలకు పోకుండా జనసేన శ్రేణులు ప్రారంభం నుండి సభ ముగిసే వరకు రెట్టింపు ఉత్సాహంతో ఉన్నారని అన్నారు. రామచంద్రపురం నియోజకవర్గంలో జయకేతనం సభకు నియమించిన కమిటీలో కాజులూరు మండలం తనకు అవకాశం కల్పించిన నియోజకవర్గ ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ కి శివకృష్ణ ఈసందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే తనకు చంద్రశేఖర్ అప్పగించిన అవకాశాన్ని తూచా తప్ప కుండా తనవంతు కృషి పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ అభిమానిగా,మండల యువత అధ్యక్షులుగా తాన చేసిన పనికి తనకు ఎంతో తృప్తినిచ్చిందని శివకృష్ణ ఈసందర్భంగా ఆనందం వ్యక్తం చేశారు

## స్వచ్ఛతపై కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి :కాజులూరు ఎంపీడీవో రాంబాబు.

కాజులూరు, మార్చి 15( శ్రీచక్ర)ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి నెల మూడవ శనివారం నిర్వహిస్తున్న "స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర"కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులై తమ వంతు పాత్ర పోషించాలని కాజులూరు ఎంపీడీవో జె. రాంబాబు సూచించారు. ఏ మేరకు శనివారం ఆధ్వర్యంలో కాజులురు పంచాయతీ పరిధిలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో షాపులు హౌస్ హోల్డ్స్ కి తదితరులకు పరిశుభ్రత తోపాటు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ మీద అవగాహన కల్పించారు. అలాగే స్థానిక పంచాయతీ స్వచ్ఛ కాజులురు స్వచ్ఛ దివాస్ గ్రామసభకి హాజరై గ్రామ పెద్దలకు,ప్రజలకు పరిశుభ్రత మీద అవగాహన కల్పించి దానికనుగుణంగా ఉద్యోగులకి దిశా నిర్దేశం చేసారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,అన్ని విభాగాల మండల అధికారులు , ఏపిఎం,ఎపిఓ, ఎన్ఆర్ఈజీఎస్,సచివాలయ ,హెల్త్ సిబ్బంది,అంగన్వాడి టీచర్స్, ఎస్ హెచ్ జి మెంబెర్స్ , గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలపరిధిలో అన్ని గ్రామపంచాయతీలలో స్వర్ణాంధ్ర - స్వచాంధ్ర కార్యక్రమాల్లో భాగంగా అవగాహన కార్య క్రమాలు, ర్యాలీలు, చెత్త తొలగింపు కార్య క్రమాలు, చేపట్టి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ఉపయోగించకుండా గ్రామ సభలలో తీర్మానాలు చేయించారు









## నేతలతో అధికారులు స్వచ్ఛతపై ప్రతిజ్ఞ.





రామచంద్రపురం, మార్చి 15(శ్రీచక్ర)ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన"స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆదేశాల మేరకు,మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీగాధంశెట్టి శ్రీదేవి,మున్సిపల్ కమిషనర్ నాయుడు , ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ ప్రవీణ్,మున్సిపల్ కౌన్సిలర్లు , కూటమి నాయకులు తదితరులు పాల్గొని పర్యావరణానికి ప్లాస్టిక్ ఎంత ప్రమాదమో స్థానిక ప్రజలకు, వ్యాపారస్తులకు వివరించి చారు .ప్లాస్టిక్ ని పూర్తిగా నిషేధించాలని తద్వారా పర్యావరణాన్ని పరిరక్షించాలని ఈసంధర్భంగా ఇక్కడకు హాజరైన వారందరితో ప్రతిజ్ఞ చేయించారు . అలాగే ఏరియా హాస్పిటల్ ప్రాంగణం, మున్సిపల్ కార్యాలయం తదితరు చోట్ల శుభ్రపరిచారు.

## గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నేతలతో ఆర్డీవో అఖిల సమావేశం

రామచంద్రపురం, మార్చి 15(శ్రీచక్ర)రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు రామచంద్రపురం నియోజకవర్గంలో గుర్తుపుం పోందిన రాజకీయ నాయుకులుతో ఆర్డీవో దేవరకొండ అఖిల సమావేశం నిర్వహించారు. ఈమేరకు శనివారం ఆర్డీవో అఖిల అధ్యక్షతన రామచంద్రపురం నియోజకవర్గంలో సహాయ నమోదు అధికారిరులు రామచంద్రపురం, కె.గంగవరం కాజులూరు మండలాలకు చెందిన తహసిల్దార్లు సహాయ ఓటర్ నమోదు అధికారి మున్సిపల్ కమిషనర్ తరుపున టిపివో ఆద్వర్యములో భారత ఎన్నికల సంఘం, రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి, జిల్లా ఎన్నికల అధికారుల కలెక్టర్ ఆదేశములు ప్రకారం నియోజక వర్గ స్థాయిలోను గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఎన్నికలకు సంబంధించిన అంశములు తెలియజేసి హాజరైన నుండి సూచనలు సలహాలు తీసుకున్నారు. సమావేశానికి, నియోజక వర్గములో మండలముల వారీగా ఆన్ లైన్ లో వచ్చిన 29.11.2024 నుండి 15.03.2025 వరకు వచ్చిన ఫారం-6 ధరఖాస్తులు 108 , ఫారం -7 దరఖాస్తులు ?60, ఫారం -8 ధరఖాస్తులు ?274 లు మొత్తం 442 క్లైమ్స్ వివరాలు, పెండింగ్ వివరాలపై రాజకీయ పార్టీ ప్రతినిధులకు వివరణ ఇచ్చి కాపీలను అందజేసారు. సమావేశంలో బూత్ లెవెల్ ఏజెంట్లు అందరూ వారి పి ఎస్ లలో క్లైమ్స్ ఫారం 6,7,8 ల యొక్క వివరములు తెలుసుకొని వాటిపై ఏమైనా అభ్యంతరములు ఉంటే వెంటనే బోఎల్ ఓ లకు తెలపలన్నారు. నియోజక వర్గములో ప్రతి పోలింగ్ కేంద్రము వద్ద బిఎల్ఓ ల వద్ద, ఎఇఆర్వో కార్యాలయములో తుది ఫోటో ఓటర్ల జాబితాలు ఉన్నాయని ప్రతి ఒక్కరూ తనిఖీ చేసుకొని ఓట్లు చేర్పులు, తొలగింపులు, సవరణలు కొరకు ధరఖాస్తు చేసుకోవాలని కోరారు. కొత్త గా బూత్ లెవెల్ అధికారుల నియామకం జరిగినదని, ఎస్ ఎస్ ఆర్-2025 ప్రకారం మొత్తం 203193ఓటర్లు ఉన్నారని, ఇ.పి రేటిఒ :744.35 ఉన్నాదని తెలిపారు. బిఎల్ఓ లు ఓటర్ల నమోదు, తొలగింపు, సవరణలు పై జరిగే విచారణ సమయములో బిఎల్ఓలు అందరూ హాజరై అభ్యంతరాలు ఏమైనా ఉంటే తెలపాలన్నారు. నియోజక వర్గములో 18-19 సంవత్సరాల వయస్సు కలిగినవారు ఓటరుగా నమోదు కాకపోతే వెంటనే నమోదు చేసుకోవాలన్నారు. బిఎల్ఓ లు వారి పోలింగ్ స్టేషన్ లో బూత్ లెవెల్ ఏజెంట్ల తో సమన్వయ పరచుకొని క్లైమ్స్ విచారణ జరిపి ఆరోగ్య వంతమైన ఓటర్ల జాబితాలు తయారగుటకు కృషి చేయాలని కోరారు. ఎన్నికల సమయం లో ప్రభుత్వం తరుపున వికలాంగులకు ఆటోలు ఏర్పాటు చేయాలనీ, పార్టీల పరంగా ఏర్పాటు జరగకూడదని టిడిపి నేతలు కోరారు. ఇతర ప్రాంతాల నుండి వలస వచ్చిన వారికి ఓటు ఇవ్వాలని వైయస్సార్ సిపి నేతలు కోరారు. రామచంద్రపురం మండలం జగన్నాయకులపాలెం శివారు కుడుపూడి వారి సావరం నందు కొత్త పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని జనసేన నేతలుకోరారు. టిడిపి, వైయస్సార్ సిపి, జనసేన పార్టి ప్రజా ప్రతినిధులు హాజరైయ్యారు.





## మనందరం సంకల్పించి స్వచ్ఛ గుడివాడను రూపొందించుకుందాం

**ఎమ్మెల్యే వెనిగండ్ల రాము**

**స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర....ప్రతిజ్ఞలో పాల్గొన్న ఎమ్మెల్యే**

గుడివాడ మార్చి 15:ప్రజలందరు కలిసి సంకల్పిస్తేనే స్వచ్ఛ గుడివాడ రూపకల్పన సాధ్యమవుతుందని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. గుడివాడ పురపాలక సంఘం ఆధ్వర్యంలో మెయిన్ రోడ్డులోని మున్సిపల్ పార్కులో శనివారం నిర్వహించిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పాల్గొన్నారు. ముందుగా మున్సిపల్ ఉద్యోగులు మరియు మెప్మా సిబ్బంది శ్రమదానం చేసి, పార్కులో చెత్తను తొలగించారు. అనంతరం నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞలో ఉద్యోగులతో కలిసి ఎమ్మెల్యే రాము పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ... పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. దానిలో భాగంగా ప్రతిరోజు కొంత సమయం ప్లాస్టిక్ నివారిద్దాం అన్న నినాదంతో రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న అవగాహన కార్యక్రమాల్లో పాల్గొనడం సంతోషకరమన్నారు. ముఖ్యంగా అవగాహన లేమితో కొందరకి ఎక్కడ పడితే అక్కడ చెత్త వెయ్యడం అలవాటుగా మారిందన్నారు. ప్రజలు పాత అలవాట్లను మార్చుకొని పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కలిగి ఉంటే ఎన్నో ప్రయోజనాలు ఉంటాయని ఎమ్మెల్యే రాము అన్నారు. స్వచ్ఛ గుడివాడ రూపకల్పనకు ఎంతో ప్రయత్నిస్తున్నామన్నారు. ప్రజలకు అవగాహన కల్పించి, స్వచ్ఛ గుడివాడ రూపకల్పనలో మనందరం భాగస్వామ్యం అవుదామని మున్సిపల్ సిబ్బందికి ఎమ్మెల్యే రాము పులుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ బి.శ్రీనివాసరావు, సానిటరీ ఇన్స్పెక్టర్లు అప్పారావు, లావణ్య, టిడిపి నాయకులు పండ్రాజు సాంబయ్య, వడ్డాది నాగరాజు, ఎస్కే రబ్బానీ మున్సిపల్ ఉద్యోగులు, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు.రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి మంత్రి సుభాష్.



రామచంద్రపురం, మార్చి 15( శ్రీచక్ర)మతసామరస్యానికి, సమాజంలో సమాన భావం, శాంతి కోసం ఇఫ్తార్ విందులు దోహదపడతాయని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. శనివారం రామచంద్రపురం పట్టణంలో నావ జవాన్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఇఫ్తార్ విందులో ముస్లిం సోదరులతో కలిసి మంత్రి సుభాష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ముస్లిం సోదరులను ఆత్మీయ ఆలింగనం చేసుకుంటూ వారి యొక్క యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం జరిగిన ప్రార్థనలో రాష్ట్రం సుఖశాంతులతో వర్ధిల్లాలని కోరుకుంటూ అల్లాను ప్రార్థించారు. ముస్లింలకు రంజాన్ పర్వదినాలు ఎంతో ప్రాముఖ్యమైనవని, ఉపవాస దీక్ష అనేది కేవలం అల్లా అనుగ్రహం కోసమే కాదని, సమాజంలో సోదర భావం, ఐకమత్యం, దయాగుణం, ప్రేమ పెంపొందించేందుకు దోహదపడతాయని మంత్రి సుభాష్ అన్నారు. లోకశాంతి కోసం ముస్లిం సోదరులంతా అల్లాను ప్రార్థనలు చేయాలని కోరారు. మైనార్టీల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం తగు ప్రాధాన్యత నిస్తోందని ఈ సందర్భంగా మంత్రి సుభాష్ అన్నారు. కూటమి పార్టీ సీనియర్ నాయకులు,అనంతరం ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ని, ఆయన సత్యం ని ముస్లిం పెద్దలు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు ముస్లిం పెద్దలు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# స్పోర్ట్స్ న్యూస్

# నితీశ్ కుమార్ రెడ్డి ఫుల్ ఫిట్.. సన్‌రైజర్స్‌తో కలవనున్న ఆల్‌రౌండర్



బెంగుళూరు: ఆల్‌రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డి ఫిట్‌నెస్ పరీక్షలో క్లియర్ అయినట్లు తెలుస్తోంది. వెన్ను నొప్పితో బాధపడుతున్న నితీశ్.. ఫుల్ ఫిట్ అయినట్లు ఓ రిపోర్టు ద్వారా వెల్లడైంది. అయితే త్వరలోనే అతను హైదరాబాద్ సన్‌రైజర్స్ జట్టుతో కలవనున్నట్లు కూడా వార్తలు అందుతున్నాయి. క్రికెటర్ నితీశ్ ఇటీవల జరిగిన ఆస్ట్రేలియా టెస్టు సిరీస్‌లో అద్భుతంగా రాణించిన విషయం తెలిసిందే. అయితే ఇంగ్లండ్‌తో టీ20 సిరీస్ సమయంలో అతను గాయానికి గురయ్యాడు.ఫిట్‌నెస్‌కు చెందిన అన్ని రొటీన్ పరీక్షలను నితీశ్ రెడ్డి క్లియర్ చేసినట్లు తెలుస్తోంది. యో-యో టెస్టులో కూడా అతను పాసైనట్లు రిపోర్టు ఉంది. బెంగుళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో నితీశ్ .. కోలుకుంటున్నాడు. ఫిజియో అతనికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలిసింది. ఇంగ్లండ్‌తో తొలి టీ20 మ్యాచ్‌లో ఆడినా.. దాంట్లో అతను బౌలింగ్ కానీ, బ్యాటింగ్ కానీ చేయలేదు.ఐపీఎల్‌లో హైదరాబాద్ సన్‌రైజర్స్ జట్టు .. నితీశ్ రెడ్డిని 6 కోట్లకు ఖరీదు చేసింది. గత సీజన్‌లో అతను 13 మ్యాచుల్లో 303 రన్స్ చేశాడు. అతని స్ట్రయిక్ రేట్ 143గా ఉంది. ఆస్ట్రేలియా సిరీస్‌లో అతను తన బ్యాటింగ్‌తో ఆకట్టుకున్నాడు. మెల్‌బోర్న్ టెస్టులో విరోచితంగా 114 రన్స్ చేశాడు.సన్‌రైజర్స్ జట్టు తన తొలి మ్యాచ్‌ను మార్చి 23వ తేదీన రాజస్థాన్ రాయల్స్‌తో హైదరాబాద్‌లో ఆడనున్నది.

# ఛాంపియన్స్ ట్రోఫీ విజయం.. రోహిత్ శర్మకు ప్రమోషన్..!

టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మకు భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) ప్రమోషన్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో భారత జట్టును విజేతగా నిలబెట్టడంతో ఇంకొన్నాళ్లు రోహిత్ శర్మనే కెప్టెన్‌గా కొనసాగించాలని నిర్ణయించినట్లు సమాచారం. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 విజయానంతరం రోహిత్ శర్మ అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలుకుతాడని జోరుగా ప్రచారం జరిగింది. కానీ ఈ ఊహాగానాలకు రోహిత్ శర్మ చెక్ పెట్టాడు.తాను వన్డే ఫార్మాట్‌కు వీడ్కోలు పలకడం లేదని, వదంతులు వ్యాప్తి చేయవద్దని కోరాడు. కానీ ఎప్పటి వరకు జట్టులో కొనసాగుతాననే విషయాన్ని మాత్రం వెల్లడించలేదు. 2027 వన్డే ప్రపంచకప్ ఆడి రిటైర్మెంట్ తీసుకోవాలనే యోచనలో రోహిత్ శర్మ ఉన్నట్లు వార్తలు వచ్చాయి.మరోవైపు గతేడాది ఆస్ట్రేలియాతో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో దారుణంగా విఫలమైన రోహిత్ శర్మ.. ఆఖరి టెస్ట్ తుది జట్టు నుంచి స్వయంగా తప్పుకున్నాడు. దాంతో రోహిత్ టెస్ట్ కెరీర్ ముగిసిందని, ఇంగ్లండ్ పర్యటనకు అతను దూరంగా ఉంటాడని కూడా ప్రచారం జరిగింది. జస్‌ప్రీత్ బుమ్రానే టీమిండియా టెస్ట్ టీమ్ నడిపిస్తాడని అంతా భావించారు. కానీ ఛాంపియన్స్ ట్రోఫీ విజయం నేపథ్యంలో రోహిత్ శర్మనే కెప్టెన్‌గా కొనసాగించాలని బీసీసీఐ భావిస్తున్నట్లు ఓ జాతీయ మీడియా పేర్కొంది.బుమ్రా ఫిట్‌నెస్ సమస్యలతో బాధపడుతుండటం కూడా ఇందుకు కారణంగా తెలుస్తోంది. అంతేకాకుండా ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో రోహిత్ శర్మ మెరుగ్గా రాణించాడు. దాంతో ఇంకొన్నాళ్లు రోహిత్ శర్మనే టెస్ట్ కెప్టెన్‌గా కొనసాగించాలని సెలెక్టర్లు నిర్ణయించారట.మరోవైపు 2027 వరకు ఫిట్‌గా ఉండేందుకు రోహిత్ శర్మ ఒక ప్రణాళిక సిద్ధం చేసుకున్నట్లు కూడా వార్తలు వచ్చాయి. టీమిండియా అసిస్టెంట్ కోచ్ అభిషేక్ నాయర్ సాయంతో రోహిత్.. ఫిట్‌నెస్, బ్యాటింగ్‌పై ప్రత్యేకంగా ఫోకస్ పెట్టాడట. 'రోహిత్ ప్రణాళికలో నాయర్ పాత్ర చాలా కీలకం. అతనికి తెలివైన కోచ్‌గా మంచి పేరు ఉంది. అభిషేక్ నాయర్‌కు లెటెస్ట్ బ్యాటింగ్ టెక్నిక్, స్టైల్ బాగా తెలుసు. కేఎల్ రాహుల్ సహా భారత జట్టులో చాలా మంది ఆటగాళ్లు అతని సహకారం తీసుకున్నారు.'అని రోహిత్ సన్నిహిత వర్గాలు తెలిపాయి.టీ20 ప్రపంచకప్ 2024 విజయానంతరం రోహిత్ శర్మ పొట్టి ఫార్మాట్‌కు వీడ్కోలు పలికిన విషయం తెలిసిందే.



# సన్‌రైజర్స్ ఫ్యాన్స్‌కు శుభవార్త.. ఆల్‌రౌండర్ వచ్చేస్తున్నాడు..



హైదరాబాద్: ఇండియన్ ప్రీమియర్ లీగ్ 18వ సీజన్ ప్రారంభానికి సర్వ సిద్ధమైంది. మార్చి 22వ తేదీన ఈ మెగా టోర్నీకి తెరలేవనుంది. ఈ టోర్నమెంట్‌లో అద్భుత ప్రదర్శన చేసి ట్రోఫీని దక్కించుకునేందుకు అన్ని జట్టు తీవ్రస్థాయిలో కసరత్తులు చేస్తున్నాయి. అయితే గత సీజన్ రన్నర్ అప్‌గా నిలిచిన సన్‌రైజర్స్ హైదరాబాద్ ఈసారి ట్రోఫీని దక్కించుకోవాలని పట్టుదలతో ఉంది. అన్ని విభాగాల్లో జట్టు పటిష్టంగా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో జట్టు అభిమానులకు ఓ శుభవార్త అందింది. యువ ఆల్ రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డి ఫిట్‌నెస్ సాధించాడు. జాతీయ క్రికెట్ అకాడమి నుంచి అతను ఫిట్‌నెస్ సర్టిఫికేట్ పొందాడు. గత ఐపీఎల్‌లో నితీశ్ అద్భుత ప్రదర్శన చేశాడు. 13 మ్యాచుల్లో రెండు అర్ధ శతకాలతో 303 పరుగులు చేశాడు. అంతేకాక.. 'ఎమర్జింగ్ ప్లేయర్' అవార్డును కూడా సొంతం చేసుకున్నాడుపక్కటెముకల గాయంతో క్రికెట్‌కి దూరమైన నితీశ్ బిసిసిఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీలో చికిత్స పొందాడు. తాజాగా అతను యో-యో టెస్టులో 18.1 పాయింట్లతో పాస్ అయ్యాడు. దీంతో అతను ఆదివారం నుంచి సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుతో జతకట్టనున్నాడు. కాగా, సన్‌రైజర్స్ హైదరాబాద్ ఈ సీజన్‌లో తొలి మ్యాచ్ రాజస్థాన్ రాయల్స్‌తో ఆడనుంది. ఉప్పల్ స్టేడియం వేదికగా ఈ మ్యాచ్ జరుగనుంది.

# లక్ష్య సేన్ ఔట్.. ముగిసిన భారత్ పోరాటం!

భారత బ్యాడ్మింటన్ ఆటగాళ్ల వైఫల్యం కొనసాగుతోంది. ప్రతిష్టాత్మక ఆల్ ఇంగ్లండ్ బ్యాడ్మింటన్ టోర్నీలో భారత షట్లర్లు దారుణంగా విఫలమయ్యారు. మరోసారి టైటిల్ లేకుండానే ముగించారు. ప్రిక్వార్టర్స్‌లో వరల్డ్ నెంబర్ 2ను ఓడించి ఆశలు రేకెత్తించిన లక్ష్యసేన్.. క్వార్టర్స్‌లోనే ఇంటి ముఖం పట్టాడు. ఏకపక్షంగా సాగిన పురుషుల సింగిల్స్ క్వార్టర్స్‌లో వరల్డ్ నెంబర్ 15 ర్యాంకర్ అయిన లక్ష్యసేన్ 10-21, 16-21 తేడాతో వరల్డ్ నెంబర్ 6.. లి షి ఫెంగ్(చైనా) చేతిలో ఓడిపోయాడు.ఫెంగ్‌పై గెలుపోటముల్లో 7-3తో మెరుగైన రికార్డ్ కలిగిన లక్ష్య సేన్ ఈ సారి అనవసర తప్పిదాలతో మూల్యం చెల్లించుకున్నాడు. కేవలం 17 నిమిషాల్లో తొలి గేమ్ విజయం సాధించిన ఫెంగ్.. రెండో గేమ్‌లోనూ జోరు కొనసాగించాడు. లక్ష్య పుంజుకున్నప్పటికీ చైనా ప్లేయర్ ఏ అవకాశం ఇవ్వలేదు. 37 షాట్‌ల సుదీర్ఘ ర్యాలీని గెలిచి లక్ష్య ఒక దశలో 10-8తో లీడింగ్‌లో నిలిచాడు. అయితే 14-14తో లక్ష్యసేన్‌ను సమం చేసిన చైనా ప్లేయర్ అదే జోరు కొనసాగించి మ్యాచ్‌ను త్వరగా ముగించాడు.గతేడాది మహిళల డబుల్స్‌లో సెమీఫైనల్ చేరి సంచలనం సృష్టించిన పుల్లెల గాయత్రి, ట్రీసా జాలీ జోడీ.. ఈ సారి క్వార్టర్స్‌లోనే వెనుదిరిగింది. గాయత్రి, ట్రీసా జోడీ 14-21, 10-21 తేడాతో రెండో సీడ్ షెంగ్సూ, టాన్ నింగ్(చైనా) చేతిలో ఓటమిపాలైంది. చైనా షట్లర్ల జోరు ముందు భారత జోడీ తేలిపోయింది. వరుస గేమ్‌ల్లో గెలిచిన చైనా జోడీ సెమీస్‌కు దూసుకెళ్లింది.ఈ టోర్నీలో వెటరన్ షట్లర్ పీవీ సింధు తొలి రౌండ్‌లోనే వెనుదిరిగింది. 16వ ర్యాంకర్ అయిన సింధు 21-19, 13-21, 13-21తో కిమ్ గ వున్ (కొరియా) చేతిలో ఓటమిపాలైంది.



# జహీర్ ఖాన్‌కు షాకిచ్చిన లేడీ ఫ్యాన్.. 20 ఏళ్లు అయినా అదే ప్రేమ!

టీమిండియా మాజీ పేసర్, లక్నో సూపర్ జెయింట్స్ మెంటార్ జహీర్ ఖాన్‌కు ఓ లేడీ ఫ్యాన్ ఊహించని షాకిచ్చింది. 20 ఏళ్ల క్రితం మైదానంలోని డగౌట్ నుంచి 'జహీర్.. ఐలవ్ యూ'అని ముద్దుల వర్షం కురిపించిన ఆ లేడీ ఫ్యాన్.. తాజాగా జహీర్ ఐలవ్ యూ అనే ప్లకార్డ్‌తో లక్నో సూపర్ జెయింట్స్ జట్టులోకి స్వాగతం పలికింది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. 20 ఏళ్లు అయినా జహీర్‌పై ప్రేమ చెక్కుచెదరలేదని ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు.20 ఏళ్ల క్రితం 2005లో పాకిస్థాన్‌తో బెంగళూరు వేదికగా జరిగిన మూడో టెస్ట్‌లో డ్రెస్సింగ్ రూమ్‌లో ఉన్న జహీర్ ఖాన్‌కు ఓ లేడీ ఫ్యాన్ ప్రపోజ్ చేసింది. ఐలవ్ యూ జహీర్ అనే ప్లకార్డ్‌ను ప్రదర్శిస్తూ ముద్దుల వర్షం కురిపించింది. ఆమె ప్రేమకు ఫిదా అయిన జహీర్ ఖాన్ కూడా చేతులు ఊపుతూ ఫ్లయింగ్ కిస్‌లు ఇచ్చాడు. పక్కనే ఉన్న యువరాజ్ సింగ్ జహీర్ ఖాన్‌ను ఆటపట్టించగా.. సదరు లేడీ ఫ్యాన్ సిగ్గుతో మురిసిపోయింది.ఈ ఘటన కారణంగా దాదాపు ఓ నిమిషం పాటు మ్యాచ్ కూడా ఆగిపోగా.. క్రీజులో ఉన్న సెహ్వాగ్ బిగ్ స్క్రీన్‌పై దీన్ని చూస్తూ నవ్వాడు. ఇందుకు సంబంధించిన వీడియో అప్పట్లో సెన్సేషనల్‌గా మారింది. భారత క్రికెట్ చరిత్రలోనే ఓ ఐకానిక్ మూమెంట్‌గా మారిపోయింది.అయితే ఐపీఎల్ 2025 సీజన్ నేపథ్యంలో లక్నో సూపర్ జెయింట్స్ మెంటార్‌గా జట్టుతో కలిసేందుకు వచ్చిన జహీర్ ఖాన్‌కు ఆ జట్టు సోషల్ మీడియా టీమ్ ఊహించని సర్‌ప్రైజ్ ఇచ్చింది. 20 ఏళ్ల క్రితం తనను ప్రపోజ్ చేసిన అభిమానితో స్వాగతం పలికించింది. 'జహీర్ ఐలవ్ యూ'అనే ప్లకార్డ్ ప్రదర్శించింది. ఇది చూసి జహీర్ ఖాన్ స్టన్ అయ్యాడు.ఆమె వైపు ప్రేమగా చూడగా.. సదరు లెడీ ఫ్యాన్ కూడా చాలా సిగ్గుపడుతూ రియాక్షన్ ఇచ్చింది. ఇందుకు సంబంధించిన వీడియోను లక్నో సూపర్ జెయింట్స్.. 'మా జాక్‌పై ప్రేమ ఎప్పుడూ ఉంటుంది'అనే క్యాప్షన్‌తో షేర్ చేసింది. దాంతో ఈ వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. గౌతమ్ గంభీర్ అనంతరం జహీర్ ఖాన్.. లక్నో సూపర్ జెయింట్స్ మెంటార్‌గా బాధ్యతలు చేపట్టాడు.







# ఇషాన్ కిషన్ చెల్లికి హార్దిక్ పాండ్యా గిఫ్ట్!

గుజరాత్ జెయింట్స్ ఆల్‌రౌండర్ కాశ్వీ గౌతమ్.. తన ఆరాధ్య క్రికెటర్ హార్దిక్ పాండ్యాను కలిసింది. వుమెన్స్ ప్రీమియర్ లీగ్(డబ్ల్యూపీఎల్)లో భాగంగా ముంబై ఇండియన్స్‌తో గురువారం జరిగిన ఎలిమినేటర్ మ్యాచ్‌లో గుజరాత్ జెయింట్స్ ఓటమిపాలైంది. ఈ గెలుపుతో ముంబై ఇండియన్స్ ఫైనల్ చేరగా.. గుజరాత్ జెయింట్స్ ఇంటిదారి పట్టింది. ఈ కీలక మ్యాచ్‌కు ముంబై ఇండియన్స్‌కు మద్దతుగా హార్దిక్ పాండ్యాతో పాటు బ్యాటింగ్ కోచ్ కీరన్ పోలార్డ్ ఇతర ప్లేయర్లు హాజరయ్యారు.మ్యాచ్ ముగిసిన అనంతరం కాశ్వీ గౌతమ్.. హార్దిక్ పాండ్యాను కలిసింది. ఈ సందర్భంగా ఆమెను హర్లీన్ డియోల్.. హార్దిక్‌కు పరిచయం చేసింది. 'హాయ్ సర్.. మీకు నేను పెద్ద అభిమానిని.'అని కాశ్వీ గౌతమ్ అనగా.. 'థ్యాంక్యూ.. ఈ సీజన్ ఎలా సాగింది?'అని హార్దిక్ బదులిచ్చాడు. అందుకు ఆమె చాలా బాగా సాగిందని చెప్పింది. వెంటనే హర్లీన్ డియోల్.. కాశ్వీ మీకు పెద్ద అభిమాని, మిమ్మల్ని తరుచూ ఇమిటేట్ చేస్తోందని తెలిపింది. వెంటనే హార్దిక్.. మీరు కూడా ఆల్ రౌండరా? బ్యాటింగ్ కూడా చేస్తారా? అని అడిగాడు. వెంటనే కాశ్వీ'అవును.. నేను బ్యాటింగ్ కూడా చేస్తాను. నా బ్యాట్‌పై ఊఖ33 అని రాసి ఉంది.'అని చెప్పింది. హార్దిక్ బ్యాట్ గురించి ప్రశ్నించి.. మంచి బ్యాట్‌ను బహుమతిగా పంపిస్తానని చెప్పాడు. దాంతో కాశ్వీ గౌతమ్ సంతోషం వ్యక్తం చేసింది.గత సీజన్‌లో రూ. 2 కోట్లకు కాశ్వీ గౌతమ్‌ను గుజరాత్ జెయింట్స్ కొనుగోలు చేసింది. అయితే గాయంతో ఆ సీజన్ ఆడలేకపోయింది. తాజా సీజన్‌లో 9 మ్యాచ్‌లు ఆడి 6.45 ఎకానమీతో 11 వికెట్లు పడగొట్టింది. బ్యాట్‌తోనే విలువైన పరుగులు చేసింది. కాశ్వీ గౌతమ్‌ను నెటిజన్లు ఇషాన్ కిషన్ చెల్లెలుగా పిలుస్తారు. చూడటానికి ఈ ఇద్దరూ ఒకేలా ఉండటంతో ఆమెకు నెటిజన్లు ఇషాన్ కిషన్ సిస్టర్ అనే పేరు పెట్టారు. ఈ క్రమంలోనే ఇషాన్ కిషన్ చెల్లికి హార్దిక్ పాండ్యా గిఫ్ట్ ఇస్తానని ప్రామిస్ చేశాడని కామెంట్ చేస్తున్నారు. అయితే కాశ్వీ గౌతమ్‌కు ఇషాన్ కిషన్‌కు ఎలాంటి సంబంధం లేదు. ఇషాన్ కిషన్ జార్ఖండ్‌కు చెందిన ఆటగాడు అయితే.. కాశ్వీ గౌతమ్.. ఛండీఘడ్ ప్లేయర్.






శ్రీచక్ర
ఆదివారం 16 మార్చి 2025

# మీ కళ్ళ చుట్టూ అసహ్యంగా కనిపించే నల్లని వలయాలు తొలగించుకోవడానికి మార్గాలు!



ఈ రోజుల్లో చాలా మంది ఎదుర్కొంటున్న సమస్యలలో ఒకటి డార్క్ సర్కిల్స్(కళ్ల క్రింద నల్లని వలయాలు). స్త్రీ, పురుష అనే లింగ బేదం లేకుండా ఎదుర్కొంటున్న సమస్య ఇది. ఇది ఒకరి ఆత్మవిశ్వాసాన్ని ప్రభావితం చేస్తుంది. ఈ వలయాలు వృద్ధాప్య ప్రక్రియ సమయంలో ఎక్కువగా కనబడుతాయి. కానీ ఈ వలయాలు వివిధ కారణాల వల్ల కూడా వస్తాయి. నిద్రలేమి, అధిక ధూమపానం, సరైన ఆహారం మరియు పర్యావరణ కాలుష్యం వీటిలో ఉన్నాయి.నేడు, ఒకే వారంలో లేదా నెలలో అనేక సౌందర్య ఉత్పత్తులు అమ్ముడవుతున్నాయి. ఈ పదార్థాలలోని రసాయనాల వల్ల, చర్మ కణాలు ఎక్కువగా ప్రభావితం అయ్యే అవకాశం ఉంది. కానీ, సరైన జాగ్రత్తతో, అలాంటి నల్లటి వలయాలను శాశ్వతంగా పోగొట్టుకోవచ్చు. మన ఇంటిలోని కొన్ని సాధారణ వస్తువులతో కూడా దీన్ని సులభంగా తొలగించవచ్చు. ఈ వ్యాసంలో కళ్ళ క్రింద నల్లటి వలయాలను సహజంగా మరియు శాశ్వతంగా పోగొట్టడానికి కొన్ని సాధారణ మార్గాలను అందిస్తుంది. అవి..కలబందకలబందలబంద చర్మంలోని త్వరగా శోషింపబడుతుంది, చర్మ కణాలను పోషిస్తుంది మరియు కళ్ళ క్రింద చర్మాన్నిటైట్ గా మార్చగలదు.

మీరు తాజా కలబంద ఆకును కత్తిరించి దాని లోపల జెల్ తీసుకోవాలి. తరువాత మీ కళ్ళ క్రింద ఆ జెల్ ను రుద్దండి మరియు సున్నితంగా మసాజ్ చేయండి, 10-15 నిమిషాలు అలాగే ఉంచండి, తరువాత నీటితో కడగండి లేదా నీళ్ళలో నానబెట్టిన స్పాంజితో శుభ్రంగా తుడవండిపుదీనా ఆకులుపుదీనా ఆకులుపుదీనా ఆకులలోని విటమిన్ సి నల్లని వలయాలను నివారించడానికి సహాయపడుతుంది మరియు చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడుతుంది. నీటిలో కొన్ని పుదీనా ఆకులను వేసి మెత్తగా పేస్ట్ చేసుకోవాలి. తరువాత కళ్ళ చుట్టూ ఈ పేస్ట్ ను రాయండి, 10 నిమిషాలు తర్వాత చల్లటి నీటితో శుభ్రం చేసుకోండి. మీరు మంచి ఫలితాలను పొందాలంటే రోజూ రాత్రి నిద్రించడానికి ముందు ఇలా చేయండి. పసుపుపసుపుపసుపు చర్మాన్ని ప్రకాశవంతం చేసే ఏజెంట్లను కలిగి ఉంటుంది. ఇవి చర్మం నల్లబడటం తగ్గించడానికి సహాయపడతాయి. ఒక గిన్నెలో 1/4 టీస్పూన్ పసుపు పొడి, 1 స్పూన్ కొబ్బరి నూనె లేదా బాదం నూనె కలపండి, మీ కళ్ళ చుట్టూ రుద్దండి, 10 నిమిషాలు అలాగే ఉంచండి చల్లటి నీటితో శుభ్రం చేసుకోండి. వారానికి 2-% సార్లు ఇలా చేస్తే మీకు మంచి ఫలితాలు





వస్తాయి.బంగాళాదుంపబంగాళాదుంపబంగాళాదుంపలలోని బ్లీచింగ్ లక్షణాలు చర్మం నల్లబడటం నుండి ఉపశమనం పొందుతాయి. బంగాళాదుంపలు కళ్ళ చుట్టూ మంటను కూడా తగ్గిస్తాయి. బంగాళాదుంపలను 1 గంట రిఫ్రిజిరేటర్లో ఉంచండి, తరువాత చర్మాన్ని తొలగించి, కడిగి, కళ్ళ మీద ఉంచండి, రాత్రిపూట కళ్ళమీద ఉంచి, మరుసటి రోజు ఉదయం గోరువెచ్చని నీటితో కడగాలి. మీరు ప్రతి రాత్రి నిద్రించే ముందు ఇలా చేస్తే, మీరు మంచి మార్పును చూడవచ్చు.గ్రీన్ టీ బ్యాగ్గ్రీన్ టీ బ్యాగ్గ్రీన్ టీ బ్యాగులు కళ్ళ చుట్టూ నల్లదనాన్ని తగ్గించడానికి సహాయపడతాయి. ఇది కళ్ళను రిఫ్రెష్ చేస్తుంది మరియు కాంతివంతంగా చేస్తుంది. గ్రీన్ టీ సంచులను నీటిలో ఉంచండి, వాటిని 1/2 గంటలు ఫ్రిజ్‌లో నానబెట్టి, ఆపై బ్యాగ్‌లను కళ్ళపై 15 నిమిషాలు ఉంచండి. తర్వాత ముఖం కడగాలి. రోజూ ఇలా చేయండి.

పాలుపాలుపాలలో లాక్టిక్ ఆమ్లం చర్మాన్ని తేమగా మరియు తగినంత పొడిగా ఉంచడానికి సహాయపడుతుంది. ఇది కళ్ళ క్రింద ఉబ్బును తగ్గించడానికి మరియు కళ్ళ చుట్టూ నల్లని వలయాలను తగ్గించడానికి సహాయపడుతుంది. చల్లటి పాలలో శుభ్రమైన పత్తిని నానబెట్టి, కొద్దిసేపటి తర్వాత బయటకు తీసి, కళ్ళ మీద వేసుకోవాలి. 15 నిమిషాలు తరువాత కడగాలి. రోజుకు 2-3 సార్లు ఇలా చేస్తే, కళ్ళ క్రింద ఉబ్బు మరియు వలయాలు చాలా వేగంగా అదృశ్యమవుతాయి.హనీహనీతేనె యొక్క వైద్య లక్షణాలు చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి మరియు చర్మ సమస్యలను తగ్గించడానికి సహాయపడతాయి. ఇందులో ఉండే యాంటీఆక్సిడెంట్లు స్టెరిలైజేషన్ ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. ప్రతిరోజూ మీ కళ్ళ చుట్టూ తేనెను రాయండి 20 నిమిషాలు అప్లై చేసిన తర్వాత నీటితో శుభ్రం చేసుకోండి. మీరు దీన్ని రోజుకు రెండుసార్లు చేస్తే, వేగంగా వలయాలు తొలగిపోతాయి. నిమ్మరసంనిమ్మరసంనిమ్మరసంలో విటమిన్ సి ఉందని మనందరికీ తెలుసు. ఇది చర్మం నల్లబడకుండా సహాయపడుతుంది. ముఖ్యంగా నిమ్మరసం త్వరగా వలయాలను తొలగిస్తుంది. నిమ్మరసాన్ని ఒక గిన్నెలో తీసుకుని, మీ కళ్ళ చుట్టూ రాయండి, 10 నిమిషాలు ఆరిన తర్వాత, మీ ముఖాన్ని చల్లటి నీటితో కడగాలి. మీరు ప్రతి ఉదయం మరియు రాత్రి ఇలా చేయాలి. ప్రధానంగా ఈ ప్రక్రియ తరువాత, మాయిశ్చరైజర్ అప్లై చేయండి.

# పాలిసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్: 9 మీరు విస్మరించకూడని ప్రారంభ సంకేతాలు, లక్షణాలు, నివారణ




భారతదేశంలో ప్రతి ఐదుగురు మహిళలలో ఒకరు పాలిసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్ (పిసిఒఎస్) తో బాధపడుతున్నారు.. పాలిసిస్టిక్ ఓవేరియన్ సిండ్రోమ్ (పిసిఒఎస్) అనేది మహిళల్లో సాధారణ హార్మోన్ల అసమతుల్యత సమస్య. దీని బాధితులు ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మంది మహిళలు ఉన్నారు. ఒక అధ్యయనం ప్రకారం, భారతదేశంలో ఐదుగురిలో ఒకరు పాలిసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్ (పిసిఒఎస్) బారిన పడుతున్నారు. పాలిసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్ (పిసిఒఎస్) అనేది బాలికలు మరియు మహిళలలో ప్రజారోగ్య సమస్య, దీనికి జాగ్రత్తగా అంచనా వేయడం, సకాలంలో తగిన జాగ్రత్తలు తీసుకోవడం మరియు తగిన చికిత్స అవసరం.ఇది అలాంటి పరిస్థితి. ఇందులో అండాశయాలలో చిన్న పూతల ఏర్పడతాయి. స్త్రీలలో, ఆడ హార్మోన్లకు బదులుగా, మగ హార్మోన్లను ఉత్పత్తి చేయడం ప్రారంభిస్తుంది. అదనంగా, స్త్రీలు గర్భం ధరించడంలో మరియు గర్భధారణలో చాలా సమస్యలను ఎదుర్కొంటారు. ఇంకా..

సరైన సమయంలో రోగ నిర్ధారణ చేయకపోతే, అధిక రక్తపోటు, అధిక కొలెస్ట్రాల్, ఆందోళన మరియు నిరాశ, స్లీప్ అప్నియా, గుండెపోటు,



డయాబెటిస్ మరియు ఎండోమెట్రియల్, గర్భాశయం మరియు రొమ్ము క్యాన్సర్ వంటి ఇతర ఆరోగ్య సమస్యలకు పిసిఒఎస్ మహిళలను హాని చేస్తుంది. మీరు అకస్మాత్తుగా కొవ్వు రావడం ప్రారంభిస్తే, మీరు ఈ వ్యాధికి ప్రత్యక్ష ఆహ్వానం ఇస్తున్నారు. ఎందుకంటే ఈస్ట్రోజెన్ హార్మోన్ పరిమాణం పెరగడం వల్ల ఎక్కువ కొవ్వు వస్తుంది. అందువల్ల, మీరు రోజువారీ వ్యాయామం మరియు మంచి ఆరోగ్యకరమైన ఎత్తుతో ఈ సమస్యను వదిలించుకోవచ్చు. పిసిఒఎస్ లక్షణాలు మరియు ఈ వ్యాధిని నివారించే మార్గాల గురించి మరియు వైద్యుల అభిప్రాయం కూడా తెలుసుకోండి.ఖఅూా లేదా ఖఅూాఆ అంటే ఏమిటిఖఅూా లేదా ఖఅూాఆ అంటే ఏమిటిపిసిఒడి / పిసిఒఎస్: మహిళల ముఖం మీద మొటిమలు మరియు వెంట్రుకలు ప్రస్తుతం ఒక సాధారణ సమస్యగా మారాయి, ఇది సమాజంలో సిగ్గును ఎదుర్కోవడంతో పాటు మానసిక ఒత్తిడి మరియు నిరాశకు గురయ్యే ప్రమాదం ఉంది. ఈ సమస్యను పాలిసిస్టిక్ ఓవేరియన్ సిండ్రోమ్ అంటారు, ఇది సరైన చికిత్స పొందడం ద్వారా మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది. పాలిసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్ వాస్తవానికి జీవక్రియ, హార్మోన్ల మరియు మానసిక సాంఘిక వ్యాధి, దీనిని నిర్వహించవచ్చు, కానీ జాగ్రత్త తీసుకోకపోవడం రోగి జీవితాన్ని ప్రతికూలంగా ప్రభావితం చేస్తుంది. ఒక అధ్యయనం ప్రకారం, భారతదేశంలో ఐదుగురు వయోజన మహిళలలో ఒకరు మరియు ఐదుగురు యువకులలో ఇద్దరు పిసిఒఎస్‌తో బాధపడుతున్నారు. మొటిమలు మరియు హిర్సుటిజం పిసిఓడి లక్షణాల యొక్క చెత్త లక్షణాలు.పాలిసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్ (పిసిఒఎస్): పాలిసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్ (పిసిఒఎస్):పాలిసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్ (పిసిఒఎస్): పిసిఒఎస్‌లో ఇన్సులిన్ స్థాయిలు కూడా సాధారణ స్థాయిల కంటే ఎక్కువగా పెరుగుతాయిపిసిఒఎస్- పాలిసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్ (పిసిఒఎస్) కారణాలు ఏమిటి)పిసిఒఎస్- పాలిసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్ (పిసిఒఎస్) కారణాలు ఏమిటి)ఈ రోజుల్లో, అనారోగ్యకరమైన ఆహార విధానం మరియు నిశ్చల జీవితం ఈ పరిస్థితికి ప్రధాన ప్రమాద కారకాలుగా మారాయి. పిసిఒఎస్‌లో ఇన్సులిన్ స్థాయిలు కూడా సాధారణం కంటే ఎక్కువ స్థాయికి పెరుగుతాయి, ఇది బరువు పెరగడానికి మరియు ఇతర సమస్యలకు కారణమవుతుంది. పాలిసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్ యొక్క లక్షణాలు

పాలిసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్ యొక్క లక్షణాలుపిసిఒఎస్ యొక్క ప్రధాన లక్షణం హైపరాండ్రోజనిజం, అంటే ఆడవారి శరీరంలో అధిక స్థాయిలో ఆండ్రోజెన్‌లు




(పురుషుల లైంగిక హార్మోన్లు, టెస్టోస్టెరాన్ వంటివి). ఈ పరిస్థితిలో, స్త్రీ ముఖం మీద జుట్టు వస్తుంది.మీరు విస్మరించకూడని ఖఅూా యొక్క మొదటి సంకేతాలు1. సందేహం లేకుండా క్రమరహిత పీరియడ్స్ ఖఅూా యొక్క మొదటి సంకేతం. క్రమరహిత రుతుచక్రం 21 రోజుల కంటే ముందు మరియు తరువాత పెద్దలలో 35 రోజుల కంటే మరియు యువ టీనేజ్‌లో 45 రోజుల కంటే ఎక్కువ కాలం వస్తుంది, ఇది ఖఅూా యొక్క సంకేతం కావచ్చు.

గర్భవం పొందడంలో ఇబ్బందులు ర్భవం పొందడంలో ఇబ్బందులు2. గర్భవం పొందడంలో ఇబ్బందులు అనుభవించడం కూడా పిసిఒఎస్‌కు సంకేతం. మీరు చాలా కాలం నుండి ప్రయత్నిస్తుంటే, దాని కోసం మీరే రోగ నిర్ధారణ చేసుకోవడం మంచి ఎంపిక. అకస్మాత్తుగా జిడ్డుగల చర్మం అకస్మాత్తుగా జిడ్డుగల చర్మం3. మీరు అకస్మాత్తుగా జిడ్డుగల చర్మం లేదా మొటిమలు వస్తే, ఇది విస్మరించబడని ఖఅూా యొక్క మొదటి సంకేతాలలో ఒకటి కావచ్చు.

జుట్టు సన్నబడటం మరియు జుట్టు రాలడం కూడాజుట్టు సన్నబడటం మరియు జుట్టు రాలడం కూడా4. జుట్టు సన్నబడటం మరియు జుట్టు రాలడం కూడా పిసిఒఎస్ సంకేతాలు మరియు ఇది దీర్ఘకాలం పాటు కొనసాగితే తీవ్రంగా తీసుకోవాలి. పిసిఒఎస్‌తో జీవించడం టైప్ 2 డయాబెటిస్ ప్రమాదాన్ని





పిసిఒఎస్‌తో జీవించడం టైప్ 2 డయాబెటిస్ ప్రమాదాన్ని5. పిసిఒఎస్‌తో జీవించడం టైప్ 2 డయాబెటిస్ ప్రమాదాన్ని పెంచుతుంది - ఇది రక్తంలో చక్కెర సాధారణ స్థాయిల కంటే ఎక్కువగా ఉంటుంది.మూడ్ స్వింగ్స్ మరియు డిప్రెషన్మూడ్ స్వింగ్స్ మరియు డిప్రెషన్6. మూడ్ స్వింగ్స్ మరియు డిప్రెషన్ కూడా పిసిఒఎస్‌తో సంబంధం ఉన్న ప్రమాద కారకాలు. మీరు పిసిఒఎస్‌ను ఎక్కువరోజులు విస్మరిస్తే, అది మూడ్ స్వింగ్స్ మరియు డిప్రెషన్‌కు కారణం కావచ్చు, అది మీరు నియంత్రించలేకపోవచ్చు. ఇది మీ ఆత్మవిశ్వాసాన్ని మరియు ఆత్మగౌరవాన్ని చాలా వరకు తగ్గిస్తుంది.అధిక రక్తపోటు మరియు అధిక కొలెస్ట్రాల్అధిక రక్తపోటు మరియు అధిక కొలెస్ట్రాల్7. అధిక రక్తపోటు మరియు అధిక కొలెస్ట్రాల్ ఖఅూా యొక్క ప్రమాద కారకాలు. ఈ పరిస్థితులు గుండె జబ్బులు మరియు స్ట్రోక్ ప్రమాదాన్ని పెంచుతాయి.పిసిఒఎస్ మీకు అధిక బరువును కలిగిస్తుంపిసిఒఎస్ మీకు అధిక బరువును కలిగిస్తుం8. పిసిఒఎస్ మీకు అధిక బరువును కలిగిస్తుంది, ఇది స్లీప్ అప్నియాకు దారితీస్తుంది-నిద్రపోయేటప్పుడు శ్వాస సమస్యల లక్షణం. క్యాన్సర్ లేదా గర్భం లైనింగ్ యొక్క క్యాన్సర్ వచ్చే ప్రమాదం క్యాన్సర్ లేదా గర్భం లైనింగ్ యొక్క క్యాన్సర్ వచ్చే ప్రమాదం9. సక్రమంగా లేదా కొన్ని కాలాలను అనుభవించే మహిళలు - సంవత్సరంలో 3 నుండి 4 కాలాల కన్నా తక్కువ - చాలా సంవత్సరాలు, ఎండోమెట్రియల్ క్యాన్సర్ లేదా గర్భం లైనింగ్



యొక్క క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంది.పిసిఒఎస్ గురించి వైద్యులు ఏమి చెబుతారుపిసిఒఎస్ గురించి వైద్యులు ఏమి చెబుతారున్యూఢిల్లీలోని ప్రసూతి మరియు గైనకాలజీ డైరెక్టర్ మరియు ఢిల్లీ గైనకాలజిస్ట్ ఫోరం (సౌత్) చైర్‌పర్సన్ డాక్టర్ మీనాక్షి అహుజా మాట్లాడుతూ, “మొటిమలు మరియు ముఖ జుట్టు వంటి చర్మ పరిస్థితులను సాధారణంగా సౌందర్య సమస్యలుగా పరిగణిస్తారు. మహిళలు తెలుసుకోవాలి. ఇది పిసిఒఎస్ యొక్క లక్షణం మరియు హార్మోన్ల అసమతుల్యత మరియు ఇన్సులిన్ నిరోధకత వంటి కారణాల చికిత్స కోసం వైద్య సలహా తీసుకోవాలి. “మొటిమలు మరియు హిర్సుటిజం చికిత్స గురించి డాక్టర్ మీనాక్షి అహుజా మాట్లాడుతూ, “పిసిఒఎస్ ఒక చాలెంజింగ్ సిండ్రోమ్, కానీ నష్టాలను నిర్వహించడానికి తగినంత అవకాశాలు ఉన్నాయి. పిసిఒఎస్ గురించి మంచి అవగాహన అవసరం, తద్వారా మహిళలు లక్షణాలను మరియు సరైన సమయాన్ని గుర్తించగలరు. కానీ సరైన వైద్య సహాయం పొందండి. “పిసిఒఎస్‌ను నివారించడానికి సహజ మార్గాలుపిసిఒఎస్‌ను నివారించడానికి సహజ మార్గాలుమీ జీవనశైలిని మెరుగుపరచడం ద్వారా పిసిఒఎస్‌కు చికిత్స చేయడానికి అత్యంత ప్రభావవంతమైన మార్గం. క్రమం తప్పకుండా వ్యాయామం మరియు ఆరోగ్యకరమైన ఆహారం మీకు సహాయపడతాయి మరియు బరువు తగ్గడానికి సహాయపడతాయి. బరువు తగ్గడం పిసిఒఎస్ ఉన్న మహిళలకు లేదా అమ్మాయిలకు చాలా సహాయపడుతుంది. తక్కువ ఒత్తిడి తీసుకోవడం కూడా చాలా ముఖ్యం. కొన్నిసార్లు, మీరు అధికంగా ఒత్తిడికి గురవుతున్నారనే వాస్తవం ఆలస్యం లేదా సక్రమంగా లేని రుతు చక్రానికి కారణం కావచ్చు. ఒత్తిడి మరియు నివారణ ఖఅూా నుండి ఉపశమనం పొందడానికి యోగా మరియు ధ్యానాన్ని ప్రాక్టీస్ చేయండి.బాసిల్‌బాసిల్

ఇటువంటి ఔషధ గుణాలు తులసిలో కనిపిస్తాయి. ఇది ఇన్సులిన్ స్థాయిలను నియంత్రించగలదు. దీని కారణంగా టెస్టోస్టెరాన్ ఉత్పత్తిని నిరోధించడంలో ఇది సహాయపడుతుంది. దాని వినియోగం కోసం, ప్రతిరోజూ మీ టీలో తులసి ఆకులను జోడించండి. లేదా మీరు దీన్ని స్మూతీతో తినవచ్చు. ఇలా చేయడం వల్ల మీ శరీరంలో కార్టిసాల్ మొత్తం తగ్గుతుంది. ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది. పసుపుపసుపుఇలాంటి అనేక అంశాలు పసుపులో కనిపిస్తాయి. ఈ వ్యాధిని నివారించడానికి ఇది మీకు సహాయపడుతుంది. కాబట్టి రోజూ పాలలో కలిపిన పసుపు త్రాగాలి. కానీ దీనికి ముందు, ఒక వైద్యుడిని సంప్రదించండి.గ్రీన్ టీగ్రీన్ టీగ్రీన్ టీ ఇన్సులిన్ సున్నితత్వాన్ని మెరుగుపరచడానికి మరియు గ్లూకోజ్‌స్థాయిలను నియంత్రించడానికి ఒక అద్భుతమైన మూలం. ఇన్సులిన్ స్థాయిలు ఎక్కువగా ఉంటే, మీ టెస్టోస్టెరాన్ స్థాయిలు పెరుగుతాయని దీని అర్థం, ఇది పిసిఒఎస్ యొక్క మరింత అసహ్యకరమైన లక్షణాలకు దారితీస్తుంది. ప్రతిరోజూ రెండు మూడు కప్పుల గ్రీన్ టీ ఆరోగ్య ప్రయోజనాలను పెంచుతుంది. ఇలాంటి వాటిని డైట్‌లో చేర్చుకోండిఇలాంటి వాటిని డైట్‌లో చేర్చుకోండిపిసిఒఎస్ ఉన్న మహిళలు తమ ఆహారంలో బ్రోకలీ, కాలీఫ్లవర్, బచ్చలికూర వంటి అధిక ఫైబర్ ఉన్న ఆహారాన్ని తీసుకోవాలి. అలాగే, బాదం, అక్రోట్లను, ఒమేగా, కొవ్వు ఆమ్లాలు వంటి గింజలు అధికంగా ఉండే ఆహారాన్ని తినండి. మరో మూడు భోజనం తినడానికి బదులు, ఐదు రెట్లు తక్కువ పరిమాణంలో తినండి, ఎందుకంటే ఇది జీవక్రియను నయం చేస్తుంది. సరైన బరువు స్థాయిని నిర్వహించండి.



# సినిమా



# సినీ ఇండస్ట్రీలో ఉండాలంటే సిగ్గు ఉండకూడదు



నితిన్ హీరోగా నిత్య మీనన్ హీరోయిన్ గా విజయ్ కుమార్ కొండా దర్శకత్వంలో వచ్చిన సినిమా గుండెజారి గల్లంతయ్యిందే. 2013లో రిలీజైన ఈ సినిమా బ్లాక్ బస్టర్ హిట్ అయిన విషయం తెలిసిందే. ఆల్రెడీ నితిన్, నిత్య కలిసి చేసిన ఇష్క్ మూవీ మంచి హిట్ అవడం, అదే హీరోహీరోయిన్ కాంబినేషన్ లో వచ్చిన గుండెజారి గల్లంతయ్యిందే కూడా హిట్ అవడంతో నితిన్– నిత్యను సూపర్ హిట్ పెయిర్ అనేశారు ఆడియన్స్. ఈ సినిమాలో ఇండియన్ బ్యాడ్మింటన్ స్టార్ గుత్తా జ్వాలా ఓ స్పెషల్ సాంగ్ చేసిన విషయం అందరికీ తెలిసిందే. అయితే ఈ సినిమా కంటే ముందు కూడా తనకు చాలా సినిమాల్లో ఆఫర్లు వచ్చినట్టు గుత్తా జ్వాలా రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. బ్యాడ్మింటన్ లో పీక్ లో ఉన్నప్పుడు తనకు పలు సినీ ఛాన్సులు వచ్చాయని, కానీ వాటన్నింటినీ తాను తిరస్కరించినట్టు జ్వాలా తెలిపారు. ఇండస్ట్రీలో తనకెంతో మంది ఫ్రెండ్స్ ఉన్నారని, ఇండస్ట్రీలో ఉంటే ఎలా ఉండాలో వారిని చూస్తే అర్థమవుతుందని, తాను వారిలా ఉండలేనని, సినిమాల్లో ఉండాలంటే మనమెంతో మారాలని, సిగ్గు పడకుండా ప్రతీ విషయంలో అడ్జస్ట్ అవుతూ ఉండాలని, తన భర్త విష్ణు విశాల్ కూడా సినిమాల్లో ఉన్నారని చెప్పిన జ్వాలా, ఫిల్మ్ ఇండస్ట్రీలో ఉండేవారికి 24 గంటలూ ఏదొక పని ఉంటుందని, కానీ స్పోర్ట్స్ పర్సన్స్ కు అలా కాదని, 10 గంటలు ప్రాక్టీస్ చేస్తే తర్వాత రెస్ట్ తీసుకోవచ్చని అన్నారు. మంచు విష్ణు ఇన్ని తెలిసినప్పటికీ గుండెజారి గల్లంతయ్యిందే సినిమాలో సాంగ్ చేయడానికి రీజన్ మాత్రం తన ఫ్రెండ్ నితినే అని ఆమె చెప్పుకొచ్చింది. ఓ సారి పార్టీలో ఉన్నప్పుడు నితిన్ తనకు ఆ స్పెషల్ సాంగ్ గురించి చెప్పి ఆ సాంగ్ ను చేయమని అడిగాడని, దానికి తాను క్యాజువల్ గా ఓకే చెప్పానని, కానీ మూడ్నెళ్ల తర్వాత నితిన్ వచ్చి సాంగ్ ఫైనల్ చేశామని చెప్పాడని, తాను చేయలేనని చెప్పినా నితిన్ వినలేదని, తన కోసమే ఆ స్పెషల్ సాంగ్ చేశానని గుత్తా చెప్పారు. తాను ఆ సాంగ్ చేయడం వల్ల నేషనల్ మీడియాలో కూడా ఆర్టికల్స్ వచ్చాయని, ఫలితంగా సినిమాకు మంచి ప్రమోషన్ జరిగిందని, నితిన్ కూడా నీ వల్లే తమ సినిమాకు నేషనల్ మీడియాలో ప్రమోషన్స్ జరుగుతున్నాయని అనేవాడని, ఆ సాంగ్ వల్ల జరిగిన మంచేదైనా ఉందంటే నితిన్ కు హిట్ దక్కడమేనని, ఇప్పుడు దాని గురించి మాట్లాడాలంటేనే చాలా ఇబ్బందిగా ఉందని గుత్తా జ్వాలా చెప్పారు

# నయనతార పనికి రాదన్నాడట!



నయనతార ప్రస్తుతం సౌత్ ఇండియాలో స్టార్ హీరోయిన్. బాలీవుడ్ హీరోయిన్స్ స్థాయిలో పారితోషికం తీసుకుంటూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు సొంతం చేసుకున్న ముద్దుగుమ్మ నయనతార లేడీ సూపర్ స్టార్ ట్యాగ్‌ను సొంతం చేసుకుంది. తనను లేడీ సూపర్ స్టార్ అంటూ పిలవద్దని స్వయంగా ఆమె విజ్ఞప్తి చేసినా కూడా ఫ్యాన్స్ మాత్రం ఆమెను అలాగే పిలుస్తూ ఉంటారు. ఒక్కో సినిమాకు రూ.4 కోట్ల నుంచి రూ.6 కోట్ల పారితోషికం తీసుకుంటూ సౌత్‌లోనే స్టార్ హీరోయిన్‌గా నిలిచిన నయనతార కెరీర్ ఆరంభంలో తీవ్ర ఇబ్బందులు, అవమానాలు ఎదుర్కొందట. ముఖ్యంగా ఒక సినిమా దర్శకుడు సెట్‌కి వెళ్తే అవమానించి వెనక్కి పంపించాడట. కోలీవుడ్ సినిమాలతో ఇండస్ట్రీకి పరిచయం అయిన నయనతార మొదటి సినిమా పార్థిబన్ దర్శకత్వంలో చేయాల్సి ఉంది. సినిమాలో ముఖ్య పాత్రకు ఎంపిక అయిన నయనతార కొన్ని కారణాల వల్ల షూటింగ్‌కి ఆలస్యం అయింది. నయనతార చెప్పిన టైంకి వెళ్లక పోవడంతో పార్థిబన్‌కి కోపం వచ్చింది. ఇంకా సినిమాల్లో నటించకుండానే ఇంత పొగరు ఏంటి, షూటింగ్‌కి ఇంత ఆలస్యం అయితే ఎలా అంటూ ఆమె మొహం మీదే మీరు ఈ సినిమాకు అక్కర్లేదు వెళ్లిపోండి అని వెనక్కి పంపించేశాడట. దాంతో ఆమె ఆ సినిమాలో ఎంపిక అయి నటించకుండానే వెనక్కి వెళ్లి పోవాల్సి వచ్చింది. ఆ సమయంలో నయనతార చాలా బాధను అనుభవించిందట. పార్థిబన్ తన సినిమా నుంచి తప్పించిన కొన్నాళ్లకే నయనతారకు అదృష్టం కొద్దీ హరి దర్శకత్వంలో నటించే అవకాశం దక్కించుకుంది. సీనియర్ నటుడు శరత్ కుమార్ హీరోగా నటించిన 'అయ్యా' సినిమాతో నయనతార ఇండస్ట్రీలో అడుగు పెట్టింది. ఆ సినిమా మొదటి రోజు షూటింగ్ అనుభవాన్ని నటుడు శరత్ కుమార్ ఇటీవల ఒక కార్యక్రమంలో షేర్ చేశారు. దర్శకుడు హరి మొదటి రోజు నయనతారను మోడ్రన్ డ్రెస్‌లో చూసి ఈమె మన సినిమాకు సెట్ కాదు, వెంటనే బయటకు పంపించేయండి అంటూ తన టీం మెంబర్స్‌తో అన్నాడు. కానీ సాయంత్రం వరకు ఆమెను అక్కడే ఉంచి మరో డ్రెస్‌లో, కాస్త విభిన్నమైన మేకోవర్‌తో హరి ముందు ఉంచితే అప్పుడు ఆయన ఓకే అన్నాడు. మొదటి సినిమా చేయడం కోసం చాలా కష్టపడ్డ నయనతార ఆ వెంటనే సూపర్ స్టార్ రజనీకాంత్ చంద్రముఖి సినిమాలో నటించే అవకాశం దక్కించుకుంది. చంద్రముఖి సినిమా తర్వాత నయనతార వెనక్కి తిరిగి చూసుకోవాల్సిన అవసరం రాలేదు. తక్కువ సమయంలోనే స్టార్ హీరోయిన్‌గా ఎదిగింది. కేవలం తమిళ్‌లో మాత్రమే






# నియమ నిబంధనలతో సాయి పల్లవికి సమస్యేనా?

సాయి పల్లవి గ్లామర్ పాత్రలకు దూరంగా ఉంటుందన్నది తెలిసిందే. ఎన్ని కోట్లు ఆఫర్ చేసినా? పాత్ర కోసం పనిచేస్తుంది తప్ప పారితోషికం కాదని ఇప్పటికే చాలా సినిమాలతో ప్రూవ్ చేసింది. గ్లామర్ పాత్రల్లో నటించాలని ఎన్నో అవకాశాలు..కోట్లు గుమ్మరించడానికి నిర్మాతలు ముందుకొచ్చినా? నో వే అనేసింది. దర్శక, రచయితలు ఆమెను ఒప్పించడానికి ఎంతగా కష్టపడాలి? అన్నది ఇటీవలే చందు మొండేటి మాటల్లో అర్దమైంది. కెరీర్ మొదలైన దగ్గర నుంచి నేటివరకూ కేవలం డీసెంట్ రోల్స్ మాత్రమే చేసింది. తాను ఏ సినిమా చేసినా? అందులో హీరో ఉన్నా? హీరోతో పాటు తన పాత్ర కూడా అంతే బలంగా ఉండేలా చూసుకుంది. ఈ విషయంలో సాయి పల్లవి ఎంతో తెలివిగా సక్సస్ అయింది. ఎక్కడా గ్లామర్ , స్కిన్ షోలకు చోటు ఇవ్వకుండా నటించింది. దీంతో సాయి పల్లవితో సినిమా తీయాలనుకుంటే కొన్ని కండీషన్లు ఉంటాయి? అని దర్శకులకు అర్దం చేసుకుని..ఆమె అభిరుచి మేరకు పాత్రలు రాయడం మొదలు పెట్టారు. ఇంతవరకూ బాగానే ఉంది. మరి ఇలాగే ఉంటే ఇండస్ట్రీలో లాంగ్ కెరీర్ ఉంటుందా? అంటే అది కష్టమనే నిపుణులు భావిస్తున్నారు. ఇండస్ట్రీకి కొత్త నీరు వచ్చే కొద్దీ పాత నీరు పోవడం సహజం అన్న మాటను గుర్తు చేస్తున్నారు. ఎంత ఫేం ఉన్నా? సీన్ డిమాండ్ చేసిందంటే? నటి పూర్తిగా డైరెక్టర్ కోణంలో నటించాల్సి ఉంటుందని ఇప్పటి వరకూ ఆ ఛాన్స్ సాయి పల్లవి విషయంలో ఏ డైరెక్టర్ తీసుకోకోపోవడంతో సమస్య మొదలవ్వలేదని అంటున్నారు. ఆరోజు వచ్చిన నాడు సాయి పల్లవి కెరీర్ ప్రతికూల పరిస్థితుల్లో పడే అవకాశం ఉంటుందని భావిస్తున్నారు. ఇలాగే వదులుకుందని..చివరికి ఛాన్సులు తగ్గడంతో? తాను కూడా ఓ మెట్టు దిగాల్సి వచ్చిందన్న విషయాన్ని గుర్తు చేస్తున్నారు. ఇండస్ట్రీలో లాంగ్ కెరీర్ ఉండాలంటే సక్సెస్ , ట్యాలెంట్ తో పాటు దర్శక, రచయితల విజన్ ని కూడా అర్దం చేసుకోవా లన్నారు.



Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940**, e-mail: **sreechakratelugu@gmail.com.**